RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 15 మే 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:292

# నీట్ పరీక్ష రద్దుపై రేవంత్ రెడ్డి స్పందన

**పేపర్ లీక్ తో నీట్ పరీక్ష రద్దు**

**పారదర్శకమైన విచారణ జరపాలన్న రేవంత్ రెడ్డి**

**పోటీ పరీక్షలు విద్యార్థుల జీవితాలను నాశనం చేయకూడదని వ్యాఖ్య**



నీట్ యూజీ 2026 పరీక్ష రద్దు, పేపర్ లీక్ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా సుమారు 22.79 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ అంశంపై కేంద్రం పారదర్శకమైన విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. పరీక్ష రద్దు నిర్ణయంతో లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఇలాంటి ఘటనలు పరీక్షల వ్యవస్థపై ఉన్న విశ్వసనీయతను దెబ్బతీస్తాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.

ముఖ్యంగా పేపర్ లీక్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని, విద్యార్థులు మళ్లీ ఇబ్బంది పడకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. పోటీ పరీక్షలు అనేవి విద్యార్థుల ప్రతిభకు వేదిక కావాలి తప్ప, వారి జీవితాలను నాశనం చేసే సాధనాలుగా మారకూడదని ఆయన హితవు పలికారు. ఇదే సమయంలో ఆయన రాజకీయంగా కూడా విమర్శలు గుప్పించారు. పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు, పేపర్ లీక్ ఘటనల విషయంలో గత ప్రభుత్వ తీరు, ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ వైఖరి ఒకేలా ఉందంటూ రేవంత్ రెడ్డి చురకలు అంటించారు.

# లాయర్ అవతారంలో మమతా



కోల్ కత్తా, మే 14, (న్యూస్ పల్స్) పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ గురువారం అందరినీ ఆశ్చర్యపరిచారు. తన ట్రేడ్ మార్క్ తెల్ల చీరను పక్కన పెట్టి, అడ్వకేట్ గౌన్ ధరించి కలకత్తా హైకోర్టులో ప్రత్యక్షమయ్యారు. రాష్ట్రంలో ఎన్నికల అనంతర హింసకు సంబంధించి దాఖలైన ఒక కేసు విచారణ కోసం ఆమె స్వయంగా న్యాయవాది దుస్తుల్లో హాజరయ్యారు. ఒక ప్రజా నాయకురాలిగా కాకుండా, చట్టం తెలిసిన అడ్వకేట్‌గా ఆమె కోర్టు హాజరయ్యారు. మమతా బెనర్జీకి న్యాయవాద వృత్తితో పాత అనుబంధమే ఉంది. ఆమె 1982లో కోల్‌కతాలోని జోగేష్ చంద్ర చౌదరి లా కాలేజీ నుండి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. కలకత్తా హైకోర్టు బార్ అసోసియేషన్ డైరెక్టరీలో కూడా ఆమె పేరు నమోదై ఉంది. చట్టపరమైన నిబంధనల ప్రకారం, లా గ్రాడ్యుయేట్ అయిన ఎవరైనా ఒక క్లయింట్ తరపున వాదించేటప్పుడు మాత్రమే అడ్వకేట్ రోబ్ ధరించడానికి అనుమతి ఉంటుంది. ఈ క్రమంలోనే ఆమె ఒక న్యాయవాదిగా కోర్టుకు హాజరయ్యారు. ఈ పరిణామంపై సోషల్ మీడియాలో భిన్నమైన స్పందనలు వస్తున్నాయి. కొందరు నెటిజన్లు ఇది చాలా రిఫ్రెషింగ్ గా ఉందని, ఒక నాయకురాలు తన వృత్తిపరమైన నైపుణ్యాన్ని ఇలా ప్రదర్శించడం బాగుందని ప్రశంసిస్తున్నారు. అయితే, విమర్శకులు మాత్రం ఇది కేవలం పొలిటికల్ షో అని కొట్టిపారేస్తున్నారు. తృణమూల్ కాంగ్రెస్ మాత్రం ఈ విషయాన్ని గర్వంగా చెప్పుకుంటోంది. బెంగాల్ ప్రజల కోసం పోరాడే క్రమంలో మమతా బెనర్జీ వెనకడుగు వేయరని, సత్యాన్ని కాపాడటంలో ఆమెకున్న నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొంది. ఆమె వంటి నాయకురాలు మరొకరు లేరు అని ఎక్స్ వేదికగా పార్టీ ప్రశంసలు కురిపించింది. మొత్తానికి, మమత నల్లకోటు ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి.

# పద్మశ్రీ వన జీవి రామయ్య జ్ఞాపకార్థం జూన్ నెలలో స్మారక చిహ్నానికి శంకుస్థాపన

## ఏదులాపురం ప్రజా దర్బార్లో వన జీవి రామయ్య భార్య జానమ్మకు హామీ మంత్రి పొంగులేటి




ఖమ్మం ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ లోని సత్యనారాయణపురం క్లస్టర్ పరిధిలో గురువారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించారు.

ప్రజాదర్బార్ కు వచ్చిన ఏదులాపురం మున్సిపాలిటీ 15 డివిజన్లకు సంబంధించిన ప్రజలు నుంచి అప్లికేషన్లు తీసుకుని, వారి సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పద్మశ్రీ వన జీవిరామయ్య జ్ఞాపకార్థం జూన్ నెలలో స్మారక చిహ్నానికి శంకుస్థాపన చేస్తాం. రామయ్య భార్య జానమ్మకు తప్పకుండా పింఛన్ అందజేస్తామని ప్రజాదర్బార్ కు వచ్చిన ఆమెకు హామీ ఇచ్చారు.



ప్రకృతి ప్రేమికుడు, వన సంరక్షకుడు, వృక్షోరక్షితి రక్షిత: అని చెట్ల పెంపకం కోసం కృషి చేస్తూ 1 కోటి పైగా మొక్కలు నాటి, జీవితాన్నే చెట్ల కోసం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పద్మశ్రీ వనజీవి రామయ్య స్మారకాన్ని ఏర్పాటు చేసుకుని వారిని గౌరవించుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా, మున్సిపాలిటీని రెండు క్లస్టర్లుగా, కార్పొరేషన్ ను ఒక క్లస్టర్ గా ఏర్పరచుకొని పాలేరు నియోజకవర్గాన్నిమొత్తం 14 క్లస్టర్లుగా విభజించు కోవడం జరిగింది. ఇప్పటివరకు 11 క్లస్టర్లో ప్రజాదర్బార్ లో 16 వేల పైచిలుకు అప్లికేషన్లు వచ్చాయి. దాదాపు న్యాయమైన సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని మంత్రి అన్నారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు, ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్, అడిషనల్ కలెక్టర్, 15 వార్డుల కౌన్సిలర్లు, జిల్లాలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, క్లస్టర్ పరిధిలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను పరిశీలించిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 14 2026**

కన్నాయిగూడెంములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం గుర్రేవుల గ్రామంలో ఏర్పాటు చేసిన ఎం ఎ సి ఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గౌరవ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్డబ్ల్యూఎస్ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క పరిశీలించారు. ఈ సందర్భంగా వడ్ల తేమ శాతాన్ని మ్యాచర్ మిషన్ ద్వారా తనిఖీ చేశారు.రైతులతో మాట్లాడిన సీతక్క, వారి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. లారీ రవాణా లేదా ఇతర సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి ఏ పీఓ లలెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ శాఖ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన వి.హనుమంతరావు



హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి హనుమంతరావు గురువారం బీసీ సంక్షేమ శాఖ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించారు. సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ సలహాదారు గా బాధ్యతలు స్వీకరించిన వి.హనుమంతరావు కు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు గా నియమితులైన సీనియర్ నాయకులు హనుమంతరావు శుభాకాంక్షలు. బలహీన వర్గాలకు న్యాయం చేయలని ముందుకు వెళ్తున్న సందర్భంలో వారి బలహీన వర్గాల సంక్షేమం కోసం వారి సలహాలు సూచనలు స్వీకరిస్తాం. బలహీన వర్గాల హక్కుల కోసం అందరం కలిసి పని చేస్తామని అన్నారు.

# కేరళం సీఎంగా వీడీ సతీశన్

## కేరళం సీఎంగా సతీశన్ పేరును ప్రకటించిన హైకమాండ్



తిరునంతపురం కేరళం ముఖ్యమంత్రిగా వీడీ సతీషన్ పేరును కాంగ్రెప్ హై కమాండ్ గురువారం ప్రకటించింది. ఎర్నాకుళం జిల్లా నెట్టూరు జన్మించిన సతీష్ ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. సోషల్ వర్క్లో మాస్టర్స్, ఎల్ఎల్బీ, ఎల్ఎల్ఎం చదివారు. కేరళం హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసారు. కాంగ్రెస్ విద్యార్థి విభాగం నుంచి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. 2001లో తొలిసారి పరవూరు నుంచి ఎమ్మెల్యే అయ్యారు. పరవూరు నియోజకవర్గం నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2026లో పరవూరులో కేఎం దినకరన్, 2011లో సీపీఎం నేత పన్నుయన్ రవీంద్రన్పై విజయం సాధించారు. 2016లో శారదా మోహన్పై 20,634 ఓట్ల తేడాతో గెలుపొందారు. 12వ అసెంబ్లీలో భారత జాతీయ కాంగ్రెస్ చీఫ్ విప్గా బాధ్యతలు నిర్వహించారు. 2021లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మెంబర్గా నియామకం అయ్యారు. 2026 కేరళం ఎన్నికల్లో గెలుపులో అయన కీలక పాత్ర పోషించారు.

# ఏపీలో ఒక రోజు నో వెహికల్ డే కేబినెట్ కీలక నిర్ణయం

వార్తా 2 లో

ప్రజాబలం

15 మే 2026 శుక్రవారం

# పొదుపు బాటలో 40 దేశాలు

ఒక ఏడాది పాటు ఖర్చులు తగ్గించుకోండి. బంగారం కొనుగోలు చేయకండి. విలాసవంతమైన వస్తువుల కోసం డబ్బులు వెచ్చించకండి.. ఇటీవల హైదరాబాద్ సభలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు ఇది. సహజంగానే ప్రధానమంత్రి పిలుపునకు వక్రీకరణలు చేసేస్తుంది కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు కూడా అదే పని చేసింది.. వాస్తవానికి పొదుపు అనేది మన జీవితంలో ఒక భాగం అయితే అది చాలా బాగుంటుంది.. ఉదాహరణకు మనకు జ్వరం వస్తే డాక్టర్ మాంసాహారం తినవద్దని చెబుతుంటారు. దానివల్ల ఆరోగ్యానికి ఇబ్బంది కలుగుతుందని డాక్టర్ పరోక్షంగా హెచ్చరికలు జారీ చేస్తారు. దానిని మనం సానుకూలంగా తీసుకోవాలి. అంతేతప్ప వ్యతిరేకంగా తీసుకుంటే మన ఆరోగ్యమే పాడవుతుంది. ఇదే విషయాన్ని నరేంద్ర మోడీ పరోక్షంగా చెప్పారు. దేశ ప్రధాని సూచించిన పొదుపు మంత్రాన్ని మనలో చాలామంది వ్యతిరేకంగా చూస్తున్నారు గాని.. మన మాదిరిగానే ప్రపంచ వ్యాప్తంగా 40 దేశాలు పొదుపు మంత్రాన్ని పాటిస్తున్నాయి.పచ్చిమాసియా సంక్షోభం ఇప్పుడు ప్రపంచానికి కొత్త పాఠాలు నేర్పుతోంది. అయితే దీని నుంచి తేరుకోవడానికి ప్రపంచ వ్యాప్తంగా 40 దేశాలు పొదుపు చర్యలను పాటిస్తున్నాయి.. ఇంతకీ ఆ జాబితాలో ఎటువంటి దేశాలు ఉన్నాయంటేమన పక్కనే ఉన్న బంగ్లాదేశ్, శ్రీలంక, పెరూ వంటి దేశాలు పాఠశాలలకు సంబంధించిన పని దినాలను పూర్తిగా తగ్గించాయి. రిమోట్ లెర్నింగ్ విధానాన్ని పెంచేశాయి.. శ్రీలంకలో అయితే బుధవారాలలో కార్యాలయాలకు సెలవులు ప్రకటిస్తున్నారు. జోర్డాన్, పాకిస్తాన్ దేశాలలో ప్రభుత్వ అధికారులకు సంబంధించిన అంతర్జాతీయ ప్రయాణాలను పూర్తిగా నిషేధించాయి. విదేశాలకు సంబంధించిన ప్రతినిధులకు ఆతిథ్యం ఇవ్వడాన్ని జోర్డాన్ పూర్తిగా తగ్గించింది. ప్రభుత్వ భవనాలలో ఏసీల వినియోగాన్ని కూడా తగ్గించాలని ఆదేశాలు జారీ చేసింది. బంగ్లాదేశ్లో ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, మసీద్ ప్రాంతాలలో ఏసీల వినియోగాన్ని కనీసం 25ళీ లేదా అంతకంటే ఎక్కువ ఉష్ణోగ్రతకు సెట్ చేయాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శ్రీలంక, మలేషియా, థాయిలాండ్ ప్రాంతాలలో కూడా ఇటువంటి ఆదేశాలు అమలులో ఉన్నాయి.ఆస్ట్రేలియాలో ఎవరీ లిటిల్ బీట్ హెల్ప్స్ ప్రచారం మొదలైంది. ఇది ఇంధన వీడియో గాని స్వచ్ఛందంగా ప్రోత్సహిస్తూ ఉంటుంది.బ్రిటన్ దేశంలో చిన్న చిన్న వ్యాపారులు ఎలక్ట్రిక్ హీటింగ్ విధానానికి మారిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. దానికోసం ఆర్థిక సహాయం పొందడానికి బాయిలర్ ఆఫ్ గ్రేడ్ పథకాన్ని ఇటీవల మొదలుపెట్టారు.. విద్యుత్ వినియోగాన్ని తగ్గించడానికి శ్రీలంక ప్రభుత్వం బిల్ బోర్డులపై లైట్లు ఆపివేస్తోంది. ఫిలిప్పీన్స్, పాకిస్తాన్ దేశాలలో ప్రభుత్వ అధికారులకు నాలుగు రోజుల పని దినాలు అమలులో ఉన్నాయి. ఇందులో 50% రిమోట్ వర్క్ విధానాన్ని అక్కడి ప్రభుత్వాలు అందుబాటులో తీసుకొచ్చాయి. ఇండోనేషియాలో ప్రభుత్వ సంస్థలలో పనిచేసే ఉద్యోగులు శుక్రవారం ఇంటి వద్ద నుంచి పనిచేస్తున్నారు.. మయన్మార్ దేశంలో బుధవారం రిమోట్ వర్క్ విధానం అమలులో ఉంది. వియత్నాం కూడా ఇదే విధానాన్ని అమలు చేసే పనిలో ఉంది. మరో వైపు బంగారం ఎలా అయితే మెరుస్తుందో.. దీని ఆధారంగా సాగే రంగాలు అదే స్థాయిలో దూసుకుపోతుంటాయి. అయితే బంగారం వినియోగం స్థాయిలో ఉత్పత్తి లేకపోవడంతో భారత్ లాంటి దేశం దిగుమతుల మీద ఆధారపడుతూ ఉంటుంది. ఈ దిగుమతులే ఇప్పుడు భారత్ కు గుదిబండ లాగా మారిపోయాయి.. అందువల్లే భారత ఆర్థిక వ్యవస్థ బంగారం వల్ల తీవ్రమైన ఒత్తిడికి గురవుతోంది. అంతర్జాతీయంగా ఏర్పడిన పరిస్థితుల వల్ల బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. అయినప్పటికీ బంగారం దిగుమతులు మనదేశంలో తగ్గడం లేదు. బంగారం దిగుమతికి అధికంగా ఫారెక్స్ నిల్వలను ఖర్చు చేయడం వల్ల ఇబ్బంది ఏర్పడుతోంది. దీంతో భారత్ సుంకం పెంచుతూ నిర్ణయం తీసుకుంది.సుంకం పెంచడం వల్ల మనదేశంలో ఉన్న బంగారం, వెండి ధరలు పెరుగుతాయి. పాత బంగారం రీసైక్లింగ్ కు వచ్చేస్తూ ఉంటుంది. దీనివల్ల దిగుమతులు చాలా వరకు తగ్గుతాయి. అదే సమయంలో పన్నులు అధికంగా ఉన్నప్పుడు.. అక్రమ మార్గంలో బంగారం దేశానికి దిగుమత అయ్యే ప్రమాదం లేకపోలేదు.. దీనిని ఏ విధంగా అడ్డుకుంటారనేది తెలియాల్సి ఉంది. ఇప్పటికే మన దేశంలో ఉన్న ప్రధాన విమానాశ్రయాలలో ప్రతిరోజు కస్టమ్స్ అధికారులు విదేశాల నుంచి అక్రమంగా వస్తున్న బంగారాన్ని పట్టుకుంటున్నారు. అయితే ఇప్పుడు బంగారం మీద సుంకం పెంచిన నేపథ్యంలో.. అధికారులు దాడులను మరింత తీవ్రం చేసే అవకాశం ఉంది.ఇక మనదేశంలో బంగారం మీద సుంకం విధించడం ఇదే తొలిసారి కాదు. 2022లో బంగారం మీద సుంకం 10.75 శాతం ఉండేది. అప్పుడు దానిని 15% కి పెంచారు. 2024 లో మనదేశంలో ఆభరణాల పరిశ్రమలను ప్రోత్సహించేందుకు సుంకం మొత్తాన్ని ఆరు శాతానికి తగ్గించారు.. మధ్య ఆసియా ప్రాంతంలో యుద్ధం వల్ల సుంకం మొత్తాన్ని ఆరు శాతం నుంచి 15% పెంచారు. 2012 కంటే ముందు కూడా బంగారం పై దిగుమతి సుంకం ఉండేది. అయితే బంగారం విలువతో సంబంధం ఉండేది కాదు. 10 గ్రాములకు కేవలం 300 రూపాయలు చొప్పున సుంకం వసూలు చేసేవారు. అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో వ్యాట్ అనే విధానాన్ని కేంద్రం తీసుకొచ్చింది. అప్పుడు బంగారం విలువలో రెండు శాతం కస్టమ్స్ టాక్స్ విధించేవారు. దీంతో నాడు బంగారం మీద ఒక శాతంగా ఉన్న దిగుమతి సుంకం డబుల్ అయింది. బడ్జెట్లో అయితే దానిని నాలుగు శాతం పెంచేశారు.2013లో రూపాయి విలువ దారుణంగా పతనమైంది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు దారుణంగా పడిపోయాయి. ఈ నేపథ్యంలో ఆ సంవత్సరం ప్రభుత్వం ఏకంగా మూడుసార్లు సుంకాన్ని పెంచేసింది. 2013లో జనవరిలో నాలుగు శాతం నుంచి ఆరు శాతానికి పెంచింది. జూన్ నెలలో ఏకంగా 6 నుంచి 8 శాతానికి పెంచింది. ఆగస్టులలో 8 నుంచి 10 శాతానికి పెంచింది. 2014 అంటే నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2018 వరకు దాదాపు 10 శాతం దిగుమతి సుంకం మాత్రమే వసూలు చేసేవారు. 2019లో 12.5% పెంచేశారు. 2021 కేంద్ర బడ్జెట్లో 12.5% నుంచి 10.75% తగ్గించారు. తాజాగా 15% సుంకం పెంచిన నేపథ్యంలో.. దాని విలువలను కేంద్రం బయటపెట్టింది. 10 శాతాన్ని ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీగా.. ఐదు శాతం అగ్రికల్చర్ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ సెస్ గా ప్రకటించింది.

# ఏపీలో ఒక రోజు నో వెహికల్ డే

## కేబినెట్ కీలక నిర్ణయం

విజయవాడ, మే 14, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక సంక్షోభాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. “నా దేశం – నా బాధ్యత” అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాబోయే క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమాజం సిద్ధంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ ముందుజాగ్రత్త చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు.ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల వల్ల ఇంధన దిగుమతులు, విదేశీ మారక ద్రవ్యంపై తీవ్ర ఒత్తిడి పడుతోందని, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులకు ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని మంత్రి వివరించారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పొదుపు చర్యలు పాటించడం ద్వారా దేశానికి మేలు చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చినట్లు తెలిపారు.ఈ పొదుపు చర్యలు తొలుత ప్రజాప్రతినిధులు, అధికారుల నుంచే ప్రారంభం కావాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని పార్థసారథి తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ కాన్వాయ్‌లలో వాహనాల సంఖ్యను గణనీయంగా తగ్గించుకోవాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలను పూర్తిగా రద్దు చేసుకోవాలన్నారు. వీలైతే ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలని, సమీప ప్రాంతాలకు వెళ్లేటప్పుడు కార్లకు బదులుగా నడక లేదా సైకిల్‌ను ఆశ్రయించాలని సీఎం కోరారు.వారానికి ఒక రోజు (శుక్రవారం) ‘నో వెహికల్ డే’ పాటించాలని, ఆ రోజు వాహనాలు వినియోగించకుండా వర్చువల్ విధానంలో సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. అధికారులు కూడా వాహనాలను షేర్ చేసుకోవడం ద్వారా ఇంధనాన్ని ఆదా చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఇంధన వినియోగంపై వారానికోసారి సమీక్షించాలని, కొత్తగా కొనుగోలు చేసే వాహనాలు ఎలక్ట్రిక్ (ఈవీ) వాహనాలే అయి ఉండాలని క్యాబినెట్ నిర్ణయించింది.ప్రజలు కూడా ఈ సంక్షోభ సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి కోరారు. విహారయాత్రల కోసం విదేశాలకు వెళ్లే బదులు స్వదేశీ పర్యాటకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. బంగారం కొనుగోళ్లపై మోజు తగ్గించుకోవాలని, దీనివల్ల ఏటా వేల కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుందని అన్నారు. “స్టెప్ ఫర్ ది నేషన్” పేరుతో నడక, సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించేందుకు ప్రచార కార్యక్రమాలు చేపడతామన్నారు.ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ముఖ్యంగా ఇంధన, వ్యవసాయ రంగాల్లో కీలక మార్పులకు శ్రీకారం చుట్టాలని సీఎం ఆదేశించారన్నారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ‘పీఎం సూర్యఘర్’, ‘కుసుమ్’ వంటి సౌర విద్యుత్ పథకాలను మరింత వేగవంతం చేయాలని ఇంధన శాఖను ఆదేశించినట్లు చెప్పారు. ప్రస్తుతం లక్షల మందికి మాత్రమే చేరిన ఈ పథకాలను విస్తృతం చేసేందుకు అవసరమైన పరికరాల తయారీదారులతో, సప్లై చైన్‌తో చర్చలు జరపాలని సూచించారన్నారు. అలాగే, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) వంటి ప్రత్యామ్నాయ ఇంధన ప్లాంట్ల ఏర్పాటుకు భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారన్నారు.వ్యవసాయ రంగంలో రసాయనిక ఎరువుల వాడకం విపరీతంగా పెరిగిపోయిందని, ముఖ్యంగా యూరియా వినియోగంలో రైతుల మధ్య చాలా వ్యత్యాసం ఉందని పార్థసారథి ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు రైతులు ఎకరానికి రెండు బస్తాలు వాడుతుంటే, మరికొందరు మూడు, నాలుగు బస్తాలు వాడుతున్నారని, ఇది శాస్త్రీయంగా సరైంది కాదన్నారు. అధిక దిగుబడి కోసం కెమికల్స్ వాడకం వల్ల భూసారం దెబ్బతింటోందని, దీన్ని తగ్గించేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖకు సీఎం సూచించారని తెలిపారు. దీనికి ప్రత్యామ్నాయంగా వచ్చిన ‘నానో యూరియా’ వాడకాన్ని ప్రోత్సహించాలని కోరారు. డ్రోన్ల సహాయంతో నానో యూరియాను పొలం అంతటా సమానంగా చల్లడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని, రైతులు ఈ దిశగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

### హైబ్రీడ్ విధానంపై చర్చ

సశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పొదుపు పిలుపునకు ఏపీ ప్రభుత్వం స్పందించింది. ఇంధన సంక్షోభాన్ని నివారించే ముందస్తు చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అమలు చేసే అంశంపై ఏపీ సర్కార్ తీవ్రంగా యోచిస్తోంది. కరోనా మహమ్మారి సమయంలో ప్రాచుర్యం పొందిన ఈ విధానం, మళ్లీ ఇప్పుడు యుద్ధ పరిస్థితుల కారణంగా తెరపైకి వచ్చింది. ప్రధాని మోదీ దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావం భారత్‌పైనా ఉంటుందని, ప్రజలందరూ పొదుపు పాటించాలని సూచించారు. ముఖ్యంగా ఇంధనం వాడకాన్ని తగ్గించడం, అనవసర ప్రయాణాలు మానుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే ఆయన వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని ఒక పరిష్కారంగా ప్రస్తావించారు.ప్రధాని సూచనల తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు కూడా ఈ విషయంపై స్పందించారు. ఏపీలో ప్రభుత్వ రంగంలోనూ వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రకటించారు. భవిష్యత్తులో ప్రపంచమంతా ఇంటి నుంచే పనిచేసే రోజులు రాబోతున్నాయని, దానికి అనుగుణంగా మన ఆలోచనా విధానంలో మార్పు రావాలని ఆయన పేర్కొన్నారు. ఇంధన పొదుపు కోసం అనవసర ప్రయాణాలు తగ్గించి, టెలి, వీడియో కాన్ఫరెన్స్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు.చంద్రబాబు వ్యాఖ్యల నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అమలుకు సంబంధించిన ప్రతిపాదనలపై ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇంటి నుంచి పనిచేసేందుకు వీలున్న విభాగాలు, కార్యాలయాలకు తప్పనిసరిగా హాజరుకావాల్సిన ఉద్యోగులను గుర్తించే ప్రక్రియ చేపట్టనున్నారు. కొందరికి పూర్తిగా వర్క్ ఫ్రమ్ హోమ్, మరికొందరికి హైబ్రిడ్ విధానంలో (కొన్ని రోజులు ఇల్లు, కొన్ని రోజులు ఆఫీస్) పనిచేసే అవకాశాన్ని కల్పించే అంశాలను పరిశీలిస్తున్నారు

### ముందు జాగ్రత్తే కానీ, భయం వద్దు

ఈ చర్యలన్నీ ప్రజలను భయపెట్టడానికి కాదని, కేవలం సంభావ్య సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి సమాజాన్ని సన్నద్ధం చేయడానికేనని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. “రాబోయే ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి తప్ప, ఆదాయం తగ్గిపోతుందని ఆలోచించకూడదు. దేశ ప్రయోజనాలే ముఖ్యం” అని ఆయన పేర్కొన్నారు. ఇంధన పొదుపు వల్ల రాష్ట్రానికి వచ్చే పన్ను ఆదాయం తగ్గవచ్చనే ప్రశ్నకు ఆయన ఈ విధంగా సమాధానమిచ్చారు. ప్రభుత్వం ఇతర మార్గాల్లో ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తోందని, త్వరలోనే రాష్ట్రానికి రూ. 1.5 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు రాబోతున్నాయని తెలిపారు. ఈ పొదుపు చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐఅండ్‌పీఆర్ శాఖ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని మంత్రి కొలుసు పార్థసారథి వివరించారు.c

# పారదర్శకమైన విచారణ జరిపించాలి

హైదరాబాద్, మే 14, నీట్ యూజీ 2026 పరీక్ష రద్దు, పేపర్ లీక్ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా సుమారు 22.79 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ అంశంపై కేంద్రం పారదర్శకమైన విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. పరీక్ష రద్దు నిర్ణయంతో లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఇలాంటి ఘటనలు పరీక్షల వ్యవస్థపై ఉన్న విశ్వసనీయతను దెబ్బతీస్తాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా పేపర్ లీక్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని, విద్యార్థులు మళ్లీ ఇబ్బంది పడకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. పోటీ పరీక్షలు అనేవి విద్యార్థుల ప్రతిభకు వేదిక కావాలి తప్ప, వారి జీవితాలను నాశనం చేసే సాధనాలుగా మారకూడదని ఆయన హితవు పలికారు. ఇదే సమయంలో ఆయన రాజకీయంగా కూడా విమర్శలు గుప్పించారు. పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు, పేపర్ లీక్ ఘటనల విషయంలో గత ప్రభుత్వ తీరు, ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ వైఖరి ఒకేలా ఉందంటూ రేవంత్ రెడ్డి చురకలు అంటించారు.ఈనెల 3వ తేదీన దేశంలోని 551 నగరాల్లో.. విదేశాల్లోని 14 నగరాల్లో సుమారు 22.79 లక్షల మంది విద్యార్థులు.. పరీక్షకు హాజరయ్యారని.. ఇప్పుడు పేపర్ లీకులు, పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకల కారణంగా ఇప్పుడు మళ్లీ వారు తీవ్ర ఆందోళనలో పడినట్లు చెప్పారు. పేపర్ లీక్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. మరోసారి విద్యార్థులు ఇబ్బందులు పడకుండా కేంద్రం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జాతీయ స్థాయి పరీక్షల విశ్వసనీయతను అన్ని విధాలుగా కాపాడాలని సూచించారు. ప్రశ్నపత్రాల లీకులు లేదా అవినీతికి పాల్పడిన ఏ వ్యక్తి అయినా నెట్‌వర్క్ అయినా.. వారి పలుకుబడి లేదా హోదాతో సంబంధం లేకుండా అత్యంత కఠినమైన శిక్షను ఎదుర్కోవాల్సిందేనని తేల్చి చెప్పారు. ఈ పేపర్ లీకేజీ ఘటనతో ప్రభావితం అయిన విద్యార్థులు, తల్లిదండ్రులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.నీట్ రాసే విద్యార్థులు ఎన్నో త్యాగాలు, మానసిక ఒత్తిడి, ఆర్థిక భారాన్ని తట్టుకుని.. మరీ పరీక్షకు సిద్ధమవుతారని.. ఈ నేపథ్యంలోనే పోటీ పరీక్షలు విద్యార్థుల ఆందోళన, అనిశ్చితికి కాకుండా.. అవకాశాలు, ప్రతిభకు సాధనాలుగా మారాలని రేవంత్ రెడ్డి హితవు పలికారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకు పటిష్టమైన రక్షణ చర్యలు, టెక్నికల్ సెక్యూరిటీ, జవాబుదారీతనం ఉండాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# జైల్లో నుంచే పీఎంజీ చోరీ పథకం

కరీంనగర్, మే 14, కరీంనగర్ పట్టణంలో పట్టపగలే జరిగి సంచలనం సృష్టించిన పీఎంజే జ్యువెలరీ షాపు దోపిడీ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ దోపిడీకి పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠా ‘సుబోధ్ సింగ్ గ్యాంగ్’కు చెందిన ముగ్గురు సభ్యులను అరెస్ట్ చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మీడియా సమావేశంలో ప్రకటించారు. ఈ కేసులో మొత్తం 13 మంది నిందితులను గుర్తించామని, మిగిలిన వారి కోసం గాలింపు ముమ్మరంగా కొనసాగుతోందని ఆయన వెల్లడించారు.ఈ నెల 3న జరిగిన ఈ దోపిడీలో దుండగులు జ్యువెలరీ షాపులోకి చొరబడి కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో నలుగురు ఉద్యోగులకు బుల్లెట్ గాయాలయ్యాయి. దుండగులు 161 తులాల బంగారు ఆభరణాలు, 112 క్యారెట్ల వజ్రాలను దోచుకెళ్లారు. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి సుబోధ్ సింగ్ అని, ప్రస్తుతం అతను బీహార్‌లోని పూర్నియా జైలులో ఉంటూనే ఈ మొత్తం కుట్రకు పథక రచన చేశాడని కమిషనర్ తెలిపారు. సుబోధ్ సింగ్ ముఠాకు బీహార్, పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్, మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో దోపిడీలు చేసిన చరిత్ర ఉందని, ఇంత పకడ్బందీగా తెలంగాణలో దోపిడీ చేయడం ఇదే మొదటిసారని ఆయన పేర్కొన్నారు.ఈ కేసులో దోపిడీకి నాయకత్వం వహించిన పశ్చిమ బెంగాల్ వాసి రఘునాథ్ కర్మకార్‌ను, అలాగే రవిష్ కుమార్, మెహతాబ్ ఖాన్‌లను బెంగాల్, బీహార్ రాష్ట్రాల్లో అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టయిన వారిలో ఇద్దరు షూటర్లు కాగా, మరొకరు వారికి సహాయం అందించిన వ్యక్తి. దోపిడీకి రెండు నెలల ముందే నిందితులు ఖమ్మం, మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల వంటి ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించి, చివరకు కరీంనగర్‌ను ఎంచుకున్నట్లు దర్యాప్తులో తేలింది. దోపిడీ అనంతరం బైక్‌లపై ధర్మపురికి చేరుకుని, అక్కడి నుంచి మూడు బృందాలుగా విడిపోయి రైళ్లు, బస్సుల ద్వారా పరారయ్యారు.నిందితుల నుంచి రూ. 51,000 నగదు, రెండు మొబైల్ ఫోన్లు, రెండు సిమ్ కార్డులు, నకిలీ ఆధార్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు కొనసాగుతున్నందున పరారీలో ఉన్న నిందితుల వివరాలు వెల్లడించలేమని కమిషనర్ తెలిపారు. మిగిలిన వారిని పట్టుకునేందుకు వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని, అలాగే జైలులో ఉన్న సుబోధ్ సింగ్‌ను విచారించేందుకు కోర్టు అనుమతి కోరతామని ఆయన వివరించారు.

# ఉదయనిధి స్టాలిన్ కు యామిని మాస్ కౌంటర్

విజయవాడ, మే 14, : సనాతన ధర్మంపై తమిళనాడు మాజీ డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు దక్షిణాది రాజకీయాల్లో పెను దుమారాన్ని రేపుతున్నాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లోని హిందూ సంఘాలు, బీజేపీ నేతలు ఆయనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఈ క్రమంలో ఏపీ బీజేపీ నేత సాదినేని యామిని శర్మ చేసిన ఘాటు వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఎన్నికల్లో ఓడిపోయి ప్రతిపక్ష నేతగా మారిన ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్త వివాదానికి కేంద్రబిందువుగా మారాయి. తాజాగా అసెంబ్లీ వేదికగా ఆయన మరోసారి సనాతనం అనేది ప్రజలను విభజించే వ్యవస్థ అని, దానిని కేవలం వ్యతిరేకించడం కాదు.. పూర్తిగా నిర్మూలించాలి అంటూ చేసిన వ్యాఖ్యలు మంటలు రేపాయి. గతంలో సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియా, కరోనా వంటి వ్యాధులతో పోల్చిన ఉదయనిధి, దానిని రూపుమాపడమే మానవత్వానికి ఇచ్చే గౌరవం అని అభివర్ణించారు. ఈ వ్యాఖ్యలు హిందూ ధర్మ పట్ల ఆయనకున్న విద్వేషాన్ని చాటుతున్నాయని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. ఉదయనిధి వ్యాఖ్యలపై ఏపీ బీజేపీ రాష్ట్ర నాయకురాలు సాదినేని యామిని శర్మ అత్యంత కటువుగా స్పందించారు. నీ తల్లిని అనకూడదని ఆగుతున్నాను కానీ.. లేకపోతే అసలు నీ పుట్టుకేంటిరా అని అడగాలని ఉంది అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కోట్ల మంది నమ్మకాన్ని, వేల ఏళ్ల సంస్కృతిని అవమానించే హక్కు నీకు ఎవరిచ్చారని ఆమె ప్రశ్నించారు యామిని శర్మ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయాల్లో సంచలనంగా మారాయి.

# విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



.రాయచోటి , జిల్లాలో విద్యాభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపు లక్ష్యంగా పనిచేయాలని విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లోపాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, సమగ్ర శిక్షా , స్కిల్ డెవలప్మెంట్ మరియు అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.రాష్ట్రం లో ఈ విద్యా సంవత్సరానికి గాను "బడి పిలుస్తోంది" కార్యక్రమానికి సంబంధించి ప్రస్తుతం విద్యార్థుల నమోదు పరంగా జిల్లా ఆరో స్థానంలో ఉన్నదని ,రాబోయే రోజుల్లో ఇంకా మెరుగైన స్థానాల్లో నిలవడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని అన్నారు. రాయచోటి, పీలేరు, మదనపల్లి, వాయల్పాడు, గాలివీడు, పుంగనూరు తదితర ఆరు మండలాల్లో నమోదు ప్రక్రియ చాలా తక్కువగా ఉందని సంబంధిత మండలాల అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు.జిల్లాలోని 89 మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 60 కంటే తక్కువగా ఉన్న నేపథ్యంలో, ఆయా పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు ఇంకా మెరుగుపడేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పదో తరగతి ఫలితాల విశ్లేషణలో సైన్స్ మరియు తెలుగు సబ్జెక్టుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు గుర్తించి, వారికి ప్రత్యేక రిమీడియల్ తరగతులు నిర్వహించి అందరూ ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే విద్యాసంవత్సరం మొదటి నుంచే సైన్స్ మరియు తెలుగు సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.జి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రాథమిక చదువు, లెక్కల సామర్థ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. మార్చిలో నిర్వహించిన ఎండ్‌లైన్ పరీక్షల్లో 898 పాఠశాలలు మంచి ఫలితాలు సాధించాయని, వచ్చే ఏడాదికి కనీసం 75 శాతం పాఠశాలలు ఈ స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. మన బడి మన భవిష్యత్తు పనులను ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే సకాలంలో పనులు ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం మరియు ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు నిర్వహించాలని సూచించారు.ఇంటర్మీడియట్ ఫలితాల శాతం పెంచేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా ఇప్పటివరకు శిక్షణ పొంది ఉద్యోగాలు పొందిన వారి పూర్తి వివరాల నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఐఈఓ రవి, డిఈవో సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్ష ఏపీసీ అనురాధ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.అలాగేరాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 21 నుండి ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ రవి తో కలిసి పోలీస్, వైద్య, విద్యుత్, ఆరోగ్య, రవాణా మరియు పోస్టల్ వంటి వివిధ శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణపై కీలక సూచనలు జారీ చేశారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 41 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడతాయనీ, ఈ నెల 21 నుండి పరీక్షలు ప్రారంభమవుతాయనీ తెలిపారు.ఉదయం సెషన్: 9.00 నుండి 12.00 గంటల వరకు మధ్యాహ్నం సెషన్: 2.00 నుండి 5.00 వరకు జరుగుతాయన్నారు.మొదటి సంవత్సర పరీక్షలకు 9274 మంది, ద్వితీయ సంవత్సర పరీక్షలకు 5558 మంది వోకేషనల్ 1125 మంది మొత్తం 15957 మంది హాజరవుతారని చెప్పారు. మొత్తం 41 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లో అనుమతించబడదని, అలాగే విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, పరీక్ష కేంద్రంలో అనుమతించారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన లైట్లు,ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్క పరీక్షా కేంద్రం వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల్లో ఏదైనా సమస్య వస్తే వెంటనే తెలియజేయుటకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కంట్రోల్ రూమ్ నెంబర్ 9866112750 కు తెలియజేయవచ్చునని తెలిపారు.పరీక్షా కేంద్రాలవద్ద 163 సెక్షన్ విధించాలని, పరీక్షలు నిర్వహించే పరిసర ప్రాంతాలలో జిరాక్స్ షాపులను మూసివేయాలని చెప్పారు. విద్యార్థులు ఇబ్బంది పడకుండా త్రాగునీరు, మరుగుదొడ్లు లాంటి మౌలిక వసతులను కల్పించాలని, పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేందుకు వీలుగా ఆర్‌టిసి బస్సులను నడపాలని చెప్పారు. పరీక్ష నిర్వహించే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని, పారిశుధ్యం, త్రాగునీటి వసతులు, పరిశుద్ధ పనుల ను పంచాయితీశాఖ, మున్సిపాల్టీలు అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. కేంద్రాలవద్ద పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని చెప్పారు. పరీక్షా సమయంలో దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు.ప్రతీ పరీక్షా కేంద్రంవద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఓ ఆర్ ఎస్ పాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకు తెలిపారు . ప్రతీ కేంద్రంవద్దా సిట్టింగ్ స్క్వాడ్ తోపాటు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇంటర్ మీడియట్ పరీక్షలకు సంబంధించిన విద్య, పోలీస్, రవాణా, విద్యుత్తు, వైద్య, పోస్టల్, మున్సిపాలిటీ, పంచాయతీ రాజ్, లేబర్, పోస్టల్ తదితర శాఖలు పరీక్షలు అత్యంత పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని డిఆర్ఓ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి మరియు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి రవి, డీఈవో సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్ష ఏపీసీ శ్రీమతి అనురాధ, మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల, మున్సిపల్ శాఖ డి వై ఈఈ పి శ్రావణి, సర్వ శిక్ష అభియాన్ అధికారిని డిపిఎమ్ఓ రమేష్ బాబు, ఆర్టీసీ డిఎం ఎం. వి. ఆర్. రెడ్డి, ఇన్స్పెక్టర్ రామాంజనేయులు, పోస్టల్ అధికారిని సునంద,విద్యుత్ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు..

# 15 నుండి బాలసంస్కార్-2026 ప్రారంభం

## సేవా సమితి అధ్యక్షులుకటంగూరి సత్యనారాయణ రెడ్డి



హన్మకొండ మే 14 : శ్రీరామకృష్ణ సేవా మందిరం, కె ఎల్ ఎన్ రెడ్డి కాలనీ, హనుమకొండ యందు "బాలసంస్కార్-2026 వేసవి శిక్షణా శిబిరం" ఈ నెల 15 నుండి పది రోజులు ప్రతి రోజు ఉదయం 6 నుండి 11 గంటలవరకు నిర్వహిస్తున్నట్లు సేవా సమితి అధ్యక్షులుకటంగూరి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం నుండి జరుగనున్న "బాల సంస్కార్ 2026" కార్యక్రమంలో ఈ 10 రోజులపాటు ఉదయం గం. 5:40 ల నుండి గం 11:30ల వరకు తమ సమయాన్ని కెటాయించి, స్వచ్ఛంద వాలంటీర్ గా తమ సేవలు అందించాలన్న తపన, అభిలాష కలవారి కొరకు నిన్న (తేది:14.05.2026 శనివారం) సాయంత్రం 5 గంటలకు "వాలంటీర్ల శిక్షణ సమావేశము" మన సేవా మందిరంలో ఏర్పాటు చేయనైనది. అందులో వాలంటీర్లకు వారి బాధ్యతల పంపిణీ మరియు పాటించాల్సిన నియమనిబంధనల గురించి చర్చించి సరైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించు కోవడం జరిగింది. శిక్షణ సమావేశంలో పాల్గొన్న వాలంటీర్లు వేసవి శిబిరంలో పాల్గొనే అర్హత పొందడంతో పాటుగా తమ అమూల్య సేవలతో మూర్తిత్రయ ఆశీస్సులు పొంది 10 రోజుల బాలసంస్కార్-2026 వేసవి శిబిరాన్ని విజయవంతం చేయాలని కటంగూరి సత్యనారాయణ రెడ్డి కోరారు.

# కేటీఆర్ తో భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ భేటీ



హైదరాబాద్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఆస్ట్రేలియా కాన్సల్ జనరల్ హిల్లరీ మెక్గీచీ తో ఈరోజు సమావేశమయ్యారు. నందినగర్ లో జరిగిన ఈ భేటీలో పరస్పర ప్రయోజనాలు మరియు వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, మరియు విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ఈ సమావేశంలో ప్రస్తావించారు. గతంలో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవమున్న కేటీఆర్ ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, మరియు ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై... తెలంగాణ మరియు ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాయి. భారత్ మరియు ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా ఈ చర్చలు సాగాయి. ఆస్ట్రేలియా ప్రతినిధులతో జరిగిన ఈ భేటీ పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ భాగస్వామ్యం ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలకు మరియు సాంస్కృతిక బంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని పేర్కొన్నారు.

# నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎఫ్ సీఐ, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎస్ డబ్ల్యూసీ,నాబార్డ్, పరిశ్రమల శాఖ, ఎల్ డీ ఎం తహసీల్దార్లు, మార్క్ ఫెడ్, మార్కెటింగ్ శాఖ ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.ఎఫ్ సీఐ, ఎస్ డబ్ల్యూసీ, మార్క్ ఫెడ్ తదితర శాఖల ఆధ్వర్యంలో పంట ఉత్పత్తుల నిల్వ కోసం గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. స్థలాలు గుర్తించాలని, నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, మార్క్ ఫెడ్ అధికారి హబీబ్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ నరసింహ, నాబార్డ్ డీడీఎం దిలీప్, పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు,ఎస్ డబ్ల్యూసీ,ఎఫ్ సీ ఐ అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అఖిలప్రియ



ఆళ్లగడ్డ రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయానికి మరింత భరోసా కల్పించే దిశగా ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్‌లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రారంభించడం జరిగింది.రైతులు పండించిన జొన్నలకు సరైన గిట్టుబాటు ధర లభించేలా, మధ్యవర్తుల ఇబ్బందులు లేకుండా నేరుగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనుగోళ్లు చేపట్టే విధంగా ఈ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా ప్రారంభించినడం జరిగింది.ఈ సందర్భంగా భూమా అఖిలప్రియ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతు కష్టానికి తగిన గౌరవం దక్కేలా ప్రతి అడుగులోనూ తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.అనంతరం కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# పిప్పర గ్రామంలో కలుషిత బజ్జీలు తిని పలువురికి అస్వస్థత

ఉండి పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గ పరిధిలోని గణపవరం మండలం పిప్పర గ్రామంలో కలుషితమైన మైదా పిండితో తయారు చేసిన బజ్జీలు తిని 11 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, బజ్జీలు తయారీలో ఉపయోగించిన మైదా పిండి ఆక్వా ఫారంల కార్మికుల షెడ్లలో దాదాపు ఏడాది కాలంగా నిల్వ ఉండి ఫంగస్ పట్టినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఆహారాన్ని ఇంట్లో తయారు చేసి కుటుంబ సభ్యులు, పొరుగువారు కలిసి తిన్నట్లు అధికారులు తెలిపారు. ఇది వ్యాపార పరమైన ఆహార విక్రయం కాదని స్పష్టం చేశారు. అస్వస్థతకు గురైన వారిలో ఐదుగురు ఇంపీరియల్ ఆసుపత్రి, మరో ఐదుగురు భీమవరం ఆసుపత్రి లో చికిత్స పొందుతుండగా, రెండేళ్ల బాలుడు వర్మ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. బాధితుల్లో కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బృందాలు ఆసుపత్రుల్లోనే ఉండి బాధితుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాయి. ఆహారం తయారు చేసిన వ్యక్తి కూడా అదే ఆహారం తిని అస్వస్థతకు గురైనట్లు సమాచారం.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆసుపత్రులకు వెళ్లి బాధితులను పరామర్శించారు. బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఘటనపై అధికారులు విచారణ చేపట్టగా, ఆహారం కలుషితానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

## దేశ సమగ్ర ప్రగతికి ప్రజా భాగస్వామ్యం అత్యంత కీలకం

హైదరాబాద్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు చేసిన '7 విజ్ఞప్తుల'పై రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుత తరుణంలో 'జన్ భాగీదారీ' (ప్రజా భాగస్వామ్యం) అనేది అత్యంత ఆవశ్యకమని నేను స్పష్టం చేశాను. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు; ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఈ జాతీయ యజ్ఞంలో తమ వంతు కృషి చేయాలని అన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ సూచనలకు ఎలాంటి రాజకీయ ఉద్దేశాలు లేవు. అవి దేశ ఆర్థిక భద్రత, సామాజిక బాధ్యత మరియు దీర్ఘకాలిక జాతీయ ప్రయోజనాలకు ముడిపడి ఉన్న అంశాలు. 'వోకల్ ఫర్ లోకల్' అనే స్ఫూర్తితో.. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ, మన దేశీయ ఆర్థిక వ్యవస్థను రక్షించుకోవడంతో పాటు దాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

ప్రస్తుత అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ప్రజలు అనవసర ఖర్చుల విషయంలో సంయమనం పాటించాలి. తన కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను తగ్గించుకోవడం ద్వారా స్వయంగా ప్రధానమంత్రే మనందరికీ గొప్ప ఆదర్శంగా నిలిచారు. గౌరవ ప్రధాని ఇచ్చిన ఈ పిలుపును స్ఫూర్తిగా తీసుకుని, జాతి నిర్మాణంలో చురుకుగా పాల్గొనాలని తెలంగాణ ప్రజలందరికీ నేను మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను. దేశ సమగ్ర ప్రగతికి ప్రజా భాగస్వామ్యం అత్యంత కీలకమని అన్నారు. .

# కేంద్ర మంత్రివర్గంలో మార్పులు..?

విజయవాడ, మే 14, కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఖాయమని తెలుస్తోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు రావడం.. ప్రభుత్వాలు కొలువు తీరడం జరిగిపోయింది. ఇక 2029 సార్వత్రిక ఎన్నికలపై బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ఫోకస్ పెట్టింది. బిజెపితోపాటు ఎన్డీఏ ను మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నారు. అందుకే కేంద్ర మంత్రివర్గ విస్తరణ చేపట్టనున్నారు. ఈసారి యువతకు ప్రాధాన్యం ఇచ్చి 2029 ఎన్నికలపై గురిపెట్టనున్నారు. ఎన్డీఏ లోని మిత్రులకు ఈసారి మంత్రివర్గంలో స్థానం కల్పించనున్నారు. ప్రధానంగా ఈసారి జనసేనకు చాన్స్ ఇస్తారని తెలుస్తోంది. ఇప్పటికే మంత్రుల పనితీరు నివేదిక ప్రధాని నరేంద్ర మోడీ కి చేరింది. దానికి అనుగుణంగా కొత్తవారికి ఛాన్స్ ఇస్తారు ప్రధాని నరేంద్ర మోడీ.ఈనెల 15న ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. తిరిగి ఈనెల 20న చేరుకోనున్నారు. వచ్చిన వెంటనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ప్రచారం సాగుతోంది. అయితే ఈసారి దక్షిణాది రాష్ట్రాలకు ఛాన్స్ ఇవ్వచ్చు అనే సమాచారం ఉంది. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా తెలుగు రాష్ట్రాలకు ప్రాధాన్యం ఉంటుందని సమాచారం. ఏపీ నుంచి ఈసారి జనసేనకు ఒక మంత్రి పదవి ఇస్తారని తెలుస్తోంది. అప్పట్లోనే జనసేనకు ఒక మంత్రి పదవి ఇస్తామంటే పవన్ కళ్యాణ్ పెద్దగా సుముఖత వ్యక్తం చేయలేదు. అయితే ఈసారి మాత్రం మంత్రి పదవి తీసుకునేందుకు పవన్ కళ్యాణ్ ఆసక్తిగా ఉన్నారని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో జనసేనకు ఏపీ నుంచి ఒక మంత్రి పదవి ఖాయమని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం ఉంది.తెలుగుదేశం పార్టీ నుంచి ప్రస్తుతం ఇద్దరు ఎంపీలు కేంద్ర మంత్రివర్గంలో ఉన్నారు. అయితే ఈసారి కింజరాపు రామ్మోహన్ నాయుడు శాఖ మార్పు ఖాయమని తెలుస్తోంది. టిడిపికి కానీ మరో మంత్రి పదవి ఇస్తే.. హిందూపురం ఎంపీకి కానీ.. చిత్తూరు ఎంపీ కి కానీ ఛాన్స్ ఇస్తారని సమాచారం. రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వాలనుకుంటే నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేరును పరిగణలోకి తీసుకుంటారని తెలుస్తోంది. మరోవైపు బిజెపి ఎంపీ కి ఛాన్స్ ఇవ్వాలనుకుంటే రాజమండ్రి ఎంపీ పురందేశ్వరికి అవకాశం దొరికే పరిస్థితి కనిపిస్తోంది. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ సైతం ఆశావహుడుగా ఉన్నారు.. ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన తర్వాత మంత్రివర్గ విస్తరణ పై ఒక క్లారిటీ వస్తుంది. చూడాలి అవకాశం ఎవరికి దక్కుతుందో..

# వర్క్ ఫ్రమ్ హోమ్ రియాల్టీ

తిరుపతి, మే 14, పశ్చిమ ఆసియాలో యుద్ధ ప్రభావం మనదేశంలోనూ కనిపిస్తోంది. అందుకే ముందస్తు సన్నాహంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ పొదుపు సూచనలు చేశారు. ఇందన వినియోగాన్ని తగ్గించాలని, సొంత వాహనాలకు బదులు కార్ పూలింగ్, ప్రభుత్వ రవాణా వ్యవస్థలను ఉపయోగించుకోవాలని.. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలని.. ఇలా పలు రకాల సూచనలు చేశారు ప్రధాని నరేంద్ర మోడీ. అయితే ప్రధాని సూచనలపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ప్రకటించిన ఎనిమిది అంశాలను పాటించాలని ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఒక కార్యాచరణ ప్రకటించనున్నట్లు చెప్పారు. వర్క్ ఫ్రం హోం విధానంపై మాట్లాడారు సీఎం చంద్రబాబు.కరోనా వచ్చిన తరువాత వర్క్ ఫ్రం హోం అనేది వెలుగులోకి వచ్చింది. కంపెనీలు ఆర్థిక భారం నుంచి తప్పించుకునేందుకు.. కోవిడ్ వ్యాప్తి నియంత్రణకు గాను అప్పట్లో వర్క్ ఫ్రం హోం అమలు చేశారు. అయితే ఇప్పటికీ వర్క్ ఫ్రం హోం అమలవుతూనే ఉంది. అందుకే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వర్క్ ఫ్రం హోం అంటూ ఒక సర్వే చేపట్టింది. ఇంట్లో ఉండి ఉపాధి పొందేందుకు వీలుగా ఈ సర్వే సాగింది. గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ వర్క్ ఫ్రం హోం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని చూసింది. అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 8 అంశాల్లో పొదుపు పాటించాలని పిలుపునివ్వడంతో.. వర్క్ ఫ్రం హోం ను పక్కాగా అమలు చేయాలని భావిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. గజగదానిపై కీలక వ్యాఖ్యలు చేశారు.వర్క్ ఫ్రం హోం అనేది రియాలిటీ. ఇంటి నుంచి ప్రపంచం మొత్తం పనిచేసే పరిస్థితి ఉంటుంది. దీనికి ఎంతగానో ప్రోత్సాహం అందిస్తామని సీఎం చంద్రబాబు చెప్పడం విశేషం. ప్రభుత్వంలోనూ ఈ తరహా విధానం తెస్తామని.. తద్వారా దుబారా ఖర్చును తగ్గిస్తామన్నారు. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోడీతో పాటు హోంమంత్రి అమిత్ షా తమ కాన్వాయ్ వాహన శ్రేణిని తగ్గించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా కూడా సెక్యూరిటీ తగ్గించుకునే పనిలో ఉన్నట్లు సీఎం చంద్రబాబు సంకేతాలు ఇచ్చారు. ప్రపంచ పర్యాటక ప్రాంతాలకు వెళ్లే కంటే మన దేశంతో పాటు సొంత రాష్ట్రాల్లో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు. విదేశీ పర్యటనలకు వెళ్ళొద్దని ప్రధాని నరేంద్ర మోడీ పరోక్షంగా సూచించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే విషయాన్ని చెబుతున్నారు ఏపీ సీఎం చంద్రబాబు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వ పరంగా కూడా పొదుపు మంత్రం పై కీలక సూచనలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.పెరుగుతున్న ప్రపంచ ఇంధన ధరల నేపథ్యంలో కేంద్రం పొదుపు, మితమైన వినియోగం కోసం విస్తృతంగా ప్రచారం చేస్తోంది. అయినప్పటికీ ఎలక్ట్రానిక్స్ దిగుమతులపై ఎలాంటి ఆంక్షలు విధించే ప్రణాళికలు లేవని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. తయారీ, ఎగుమతులు, డిజిటల్ మౌలిక సదుపాయాల విస్తరణతో సహా ఆర్థిక వ్యవస్థలోని ఉత్పాదక రంగాలలో ఎలక్ట్రానిక్స్ దిగుమతులు కీలక పాత్ర పోషిస్తూనే ఉన్నాయని అధికారులు తెలిపారు.

పెరుగుతున్న ప్రపంచ మెమరీ చిప్ ధరలు సమీప భవిష్యత్తులో ఎలక్ట్రానిక్స్ దిగుమతుల విలువను పెంచవచ్చని, అదే సమయంలో భారతదేశంలో కొనసాగుతున్న డేటా సెంటర్ల నిర్మాణం, డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనకు ఏఐ (ఎఐ) సర్వర్లు అత్యవసరంగా అవసరమని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఎలక్ట్రానిక్స్ దిగుమతులు 116.17 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.కాగా సాధ్యమైన చోటల్లా ఉద్యోగులను రిమోట్‌గా పని చేయడానికి అనుమతించాలని ఈ మేరకు ఐటీ, ఐటీ ఆధారిత సేవల కంపెనీలకు సలహా ఇవ్వాలని కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖను నూతన సమాచార సాంకేతిక ఉద్యోగుల సెనేట్ (నైట్స్) కోరింది. ఇంధనాన్ని ఆదా చేయాలని, అనవసర ప్రయాణాలను తగ్గించాలని ప్రధాని ఇచ్చిన పిలుపునకు ఈ చర్య అనుగుణంగా ఉంటుందని ఆ సంఘం పేర్కొంది. ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు పొదుపు..

ఇటీవల హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో బీజేపీ బహిరంగ సభలో మాట్లాడుతూ పొదుపు చర్యల గురించి ప్రస్తావించారు. దేశ విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించడానికి, పెరుగుతున్న ప్రపంచ చమురు ధరల నుండి ఆర్థిక వ్యవస్థను కాపాడటానికి, దిగుమతి చేసుకున్న పెట్రోలియం ఉత్పత్తులను తెలివిగా ఉపయోగించాలని పౌరులను కోరారు ప్రధాని మోదీ. ఇందులో భాగంగా వర్క్-ఫ్రమ్-హోమ్ ఏర్పాట్లు, వర్చువల్ సమావేశాలు, ఆన్‌లైన్ కాన్ఫరెన్స్‌లతో సహా కోవిడ్ రోజుల నాటి అనేక పద్ధతులను పునరుద్ధరించాలని ప్రధాని పిలుపునిచ్చారు. అలాగే ప్రజా రవాణా (పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్), కార్-పూలింగ్, ఎలక్ట్రిక్ వాహనాలు, రైలు సరుకు రవాణ వినియోగాన్ని ప్రోత్సహించారు.

“చినీతిన ఈతీనీఎ ఊనీఎవ” అనేది ఇక ఫ్యూచర్ కాదు? అది ఇప్పుడు రియాలిటీ.

ఇంట్లో కూర్చొని ప్రపంచం మొత్తం కోసం పని చేసే రోజులు ఇంకా పెరుగుతాయి.

డబ్బు సంపాదించే అవకాశాలు కూడా ఎక్కువ అవుతాయి.

# స్థానిక సంస్థల ఎన్నికల కోసం కసరత్తు

విజయవాడ, మే 14, ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. కొత్త ఎస్ఈసీ అనిల్ కుమార్ పునేఠా నిర్వహించిన సమీక్షా సమావేశం రాష్ట్రంలో ఎన్నికల వేడిని ఒక్కసారిగా పెంచింది. వచ్చే మూడు నెలల కాలంలో పెండింగ్‌లో ఉన్న పంచాయతీ, పరిషత్ , మున్సిపల్ ఎన్నికలను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఏకపక్ష ఎన్నికల ఆరోపణల కారణంగా , ఈసారి అత్యంత పారదర్శకంగా ఎన్నికలు జరపాలని యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది.స్థానిక ఎన్నికల నిర్వహణ కూటమి ప్రభుత్వానికి అంత సులభం కాదు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి అద్భుత విజయం సాధించినప్పటికీ.. క్షేత్రస్థాయిలో సీట్ల సర్దుబాటు ఇప్పుడు అతిపెద్ద సవాల్‌గా మారింది. ముఖ్యంగా జనసేన, బీజేపీలు ఈసారి గతంలో కంటే ఎక్కువ స్థానాల్లో పోటీ చేసేందుకు పట్టుబట్టే అవకాశం ఉంది. పొత్తులో భాగంగా తమకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆ పార్టీల కిందిస్థాయి నేతలు ఇప్పటికే ఒత్తిడి పెంచుతున్నారు. ఐదేళ్లుగా క్షేత్రస్థాయిలో వైఎస్సార్‌సీపీ వేధింపులను తట్టుకుని నిలబడిన టీడీపీ గ్రామస్థాయి కార్యకర్తలు.. ఇప్పుడు తమకు రావాల్సిన పదవులను పొత్తుల పేరుతో ఇతర పార్టీలకు వదులుకోవాల్సి వస్తుందన్న ఆందోళనలో ఉన్నారు. క్షేత్రస్థాయిలో బలమైన నెట్‌వర్క్ ఉన్న టీడీపీ క్యాడర్‌ను కాదని జనసేన లేదా బీజేపీకి ఎక్కువ స్థానాలు కేటాయిస్తే, అది తిరుగుబాటుకు దారితీయవచ్చు. ఇదే జరిగితే కూటమి ఐక్యత దెబ్బతినే ప్రమాదం ఉందని చంద్రబాబు నాయుడు గ్రహించారు.ఎన్నికల నిర్వహణపై ప్రకటనలు వస్తున్నప్పటికీ, లోలోపల చంద్రబాబు కొంత జాప్యం చేస్తున్నట్లు కనిపిస్తోంది. దీనికి ప్రధాన కారణం పార్టీల మధ్య సమన్వయం కుదర్చడమేనని తెలుస్తోంది. ముందుగా నియోజకవర్గాల వారీగా సమన్వయ కమిటీలను వేసి, అసంతృప్తిని తగ్గించిన తర్వాతే నోటిఫికేషన్‌కు వెళ్లాలని ఆయన భావిస్తున్నారు. అందుకే ఎస్ఈసీ కసరత్తు చేస్తున్నా, ప్రభుత్వం నుండి గ్రీన్ సిగ్నల్ రావడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది. మరోవైపు పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన ఈసారి స్థానిక సంస్థల్లో తన బలాన్ని నిరూపించుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల్లో తమకు గౌరవప్రదమైన సంఖ్య దక్కాలని ఆ పార్టీ కోరుతోంది. అటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా ఏపీలో తన ఉనికిని చాటుకోవడానికి ఈ ఎన్నికలను వేదికగా మార్చుకోవాలని చూస్తోంది. ఈ మూడు పార్టీల డిమాండ్లను సమతూకం చేయడం చంద్రబాబుకు కత్తిమీద సాము లాంటిదే. వచ్చే మూడు నెలలు ఏపీ రాజకీయాల్లో అత్యంత కీలకం కానున్నాయి. అటు వైఎస్సార్‌సీపీని ఎదుర్కోవడం కంటే, ఇటు కూటమిలోని పార్టీల మధ్య సఖ్యతను కాపాడుకుంటూ సీట్ల పంపిణీ పూర్తి చేయడమే చంద్రబాబు ముందున్న ప్రధాన లక్ష్యం. ఒకవేళ ఏకాభిప్రాయం కుదరకపోతే, కొన్ని చోట్ల ‘ఫ్రెండ్లీ కాంటెస్ట్ జరిగే అవకాశాలను కూడా తోసిపుచ్చలేం.

# నిమ్మ రైతుల ఆనందం

నెల్లూరు, మే 14, ఆంధ్రప్రదేశ్‌లో నిమ్మ ధరలు రికార్డ్ స్థాయిలో పలికాయి. నెల్లూరు జిల్లా పొదలకూరు నిమ్మ మార్కెట్లో రేట్లు అమాంతం పెరిగాయి. మార్కెట్‌లో 80 కిలోల నిమ్మకాయల బస్తా ధర ఏకంగా రూ.10 వేల వరకు పలికింది.. కిలో రూ.125 వరకు విక్రయిస్తున్నారు. గత పదేళ్ల నుంచి గమనిస్తే ఇంత భారీ ధర పలకలేదని రైతులు, వ్యాపారులు అంటున్నారు. వాస్తవానికి జనవరిలో కనీస ధర లేకపోవడంతో రైతులు నష్టపోయారు. అయితే ప్రభుత్వం ఆదేశాలతో రైతులు నష్టపోకుండా కలెక్టర్ మార్కెటింగ్‌శాఖ ద్వారా కిలో రూ.8 కొనుగోలు చేసి వివిధ ప్రాంతాలకు తరలించారు. మార్చి నెలలో గిట్టుబాటు ధరలు లేక నిమ్మ రైతులు నష్టపోయారు. ఇప్పుడు ధరలు రికార్డు స్థాయిలో పెరగడంతో వారంతా ఆనందంలో ఉన్నారు.నిమ్మకాయలకు ఢిల్లీ మార్కెట్, ఈశాన్య ప్రాంతాల్లో డిమాండ్ పెరిగింది. అక్కడ ఒక నిమ్మకాయ రూ.5 వరకు ధర పలికిందని వ్యాపారులు చెబుతున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు పొదలకూరు మార్కెట్‌నుంచి రోజుకు 15 లారీల సరుకు తరలిస్తున్నామని చెబుతున్నారు.. దిగుబడులు తక్కువగా ఉన్నాయంటున్నారు. అయితే దేశంలోని ఈశాన్య రాష్ట్రాల్లో మంచు, చలి వాతావరణంతో ధరలు ఎక్కువగా లేకపోయినా.. ఇపుడిప్పుడే ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు అంటున్నారు.

# తల్లికి వందనం పథకం

## 78 లక్షల మంది అర్హులు

విజయవాడ, మే 14, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకానికి సంబంధించిన కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ ఏడాది సుమారు 78 లక్షల మంది విద్యార్థులను అర్హులుగా గుర్తించింది ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం నిధులు మరికొన్ని రోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసేందుకు సిద్ధమవుతోంది. 2026 విద్యాసంవత్సరానికి సంబంధించి అర్హులైన లబ్ధిదారుల జాబితా రూపకల్పన, నగదు జమ ప్రక్రియపై విద్యాశాఖ అధికారులు కసరత్తు వేగవంతం చేశారు. పేదరికంతో ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే ఉన్నత లక్ష్యంతో సాగుతున్న ఈ పథకం ద్వారా ఈ ఏడాది లక్షలాది కుటుంబాలకు ఆర్థిక ఊరట కలగనుంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా సుమారు 78 లక్షల మంది విద్యార్థులను తల్లికి వందనం పథకానికి ప్రాథమికంగా అర్హులుగా తేల్చారు. పాఠశాలల నుంచి సేకరించిన విద్యార్థుల డేటాను ఇప్పటికే క్రోడీకరించి, తుది వడపోత కోసం క్షేత్రస్థాయి అధికారులకు పంపారు. ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయాల్లోని సంక్షేమ కార్యదర్శులు ఈ వివరాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. ఈ తనిఖీ ప్రక్రియలో భాగంగా, విద్యార్థుల హాజరు, కుటుంబ ఆర్థిక స్థితిగతులు, ఇతర అర్హత ప్రమాణాలను సరి చూస్తున్నారు. అనర్హులను తొలగించి, నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయడమే లక్ష్యంగా ఈ పరిశీలన సాగుతోంది. ఈ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే అర్హుల తుది జాబితాను విడుదల చేసి, ముఖ్యమంత్రి చేతుల మీదుగా నగదును విడుదల చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా పాఠశాలలకు వెళ్లడం మానేయకూడదనేది ఈ పథకం ప్రధాన ఉద్దేశం. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపేలా ప్రోత్సహించడానికి, వారి విద్యా అవసరాల కోసం ప్రభుత్వం నేరుగా తల్లుల ఖాతాల్లోనే నగదును జమ చేస్తోంది. రాష్ట్రంలో అక్షరాస్యత శాతాన్ని పెంచడానికి, డ్రాపౌట్స్ సంఖ్యను తగ్గించడానికి తీసుకున్న ఒక సామాజిక విప్లవం. తల్లికి వందనం నిధులు ఎటువంటి సాంకేతిక అడ్డంకులు లేకుండా నేరుగా ఖాతాల్లో జమ కావాలి అంటే లబ్ధిదారులు కొన్ని ముఖ్యమైన చర్యలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మీ బ్యాంకు ఖాతా యాక్టివ్‌గా ఉంచుకోవాలి. అలా ఉందో లేదో చూడాలి. చాలా కాలం నుంచి లావాదేవీలు జరపని ఖాతాలు ఇన్ యాక్టివ్ అయ్యే అవకాశం ఉంది. విద్యార్థి తల్లి బ్యాంక్ ఖాతాకు ఆధార్ నెంబర్ తప్పనిసరిగా లింక్ అయ్యి ఉండాలి. ఎన్‌పీసీఐ మ్యాపింగ్ కీలకమైన అంశం. ప్రభుత్వ పథకాల నగదు డైరెక్ట్‌గా బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా అందాలంటే, ఖాతాకు ఎన్‌పీసీఐ మ్యాపింగ్ పూర్తి అయి ఉండాలి. పాఠశాల రికార్డుల్లో, సచివాలయ డేటాలో విద్యార్థి, తల్లి వివరాలు ఒకే విధంగా ఉండాలి. తల్లిదండ్రులు తమ వివరాలను లేదా ఎన్‌పీసీఐ స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో లేదా స్థానిక గ్రామ వార్డు సచివాలయంలో చెక్ చేసుకోవచ్చు. ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. ఆర్థిక సంవత్సరం ఏపీ ప్రభుత్వం సుమా3రు రూ. 8, 711 కోట్లను విద్యార్థుల కుటుంబాల ఖాతాల్లో జమ చేసింది. ఈ భారీ మొత్తం రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థుల విద్యా అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషించింది. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో లేదా అంత కంటే ఎక్కువ మొత్తంలో నిధుల విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

# జూన్ నుంచి పీఎంఈవై ఇళ్ల నిర్మాణం

నెల్లూరు, మే 14, ఆంధ్రప్రదేశ్ లో సొంతింటి కోసం ఎదురుచూస్తున్న వారి కల నెరవేరే వార్త తెలిసింది. ఏపీ పీఎంఏవై గ్రామీణ్ 2.0 కింద రాష్ట్రంలో కొత్త ఇళ్ల మంజూరుకు సంబంధించి కీలక ప్రకటన వచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేని పేదలకు విడతల వారీగా ఇళ్లు మంజూరు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రక్రియ ప్రారంభించాయి. మే, జూన్ నెలల్లో మొదటి విడతగా లక్ష ఇళ్లకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. ఏపీలో సొంతింటి కోసం అర్హులైన వారు లక్షలాది మంది పీఎంఏవై కింద దరఖాస్తు చేసుకున్నారు. గ్రామ సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరించారు. ఈ దరఖాస్తులను వీఆర్వో, ఎమ్మార్వో, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్ వారీగా పరిశీలించి, అర్హుల జాబితాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సుమారు 10 లక్షల మంది ఇంటి కోసం అప్లై చేసుకోగా, పరిశీలించిన అధికారులు దాదాపు 7 లక్షల మందిని అర్హులుగా గుర్తించబడినట్లు తెలుస్తోంది. వీరిలో మొదటి విడతగా లక్ష మందికి. ఏపీ పీఎంఏవై గ్రామీణ్ 2.0 కింద సొంతింటిని మంజూరు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం రాగానే రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి చర్యలు చేపట్టనుంది. మే చివరికల్లా కేంద్రం ఆమోదం లభిస్తే, జూన్ నెల నుంచి ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. దీంతో గ్రామాల్లో పేదలకు సొంతింటి కల నెరవేరనుంది.ఏపీ పీఎంఏవై గ్రామీణ్ 2.0 స్కీమ్ కింద ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.39 లక్షలు ఆర్థిక సాయం చేయనున్నారు. ఈ మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా అందిస్తాయి. ముఖ్యంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోవాలనుకునే వారికి ఈ సాయం అందిస్తాయి. నివేదికల ప్రకారం, కేంద్రం రూ.72 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.1.28 లక్షలు, టాయిలెట్ల నిర్మాణానికి అదనపు సాయంతో మొత్తం రూ.2.39 లక్షలు అందించే అవకాశం ఉంది. ఈ ఆర్థిక సాయాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. దరఖాస్తుదారులు ఆధార్, బ్యాంక్ అకౌంట్ లింక్, భూమి వివరాలు, ఇతర పత్రాల వివరాల్లో తప్పులు లేకుండా చూసుకోవాలి. లబ్ధిదారుల లిస్ట్ లను గ్రామ సచివాలయంలో ఉంచుతారు.

# ఆశల పల్లకిలో చిన్నమ్మ

రాజమండ్రి, మే 14, చిన్నమ్మకు స్పీకర్ దక్కనిది అందుకే.. పెద్ద కారణమే సాధారణ మెజారిటీకి కొద్ది దూరంలో ఆగిపోవడమే కాదు.. ప్రతిపక్ష కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమికి మెరుగైన సీట్లు దక్కాయి.గత రెండు పర్యాయాలు సొంతంగా మెజారిటీ సాధించి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీజేపీకి ఈసారి ఎన్నికలు మాత్రం చుక్కలు చూపించాయి. సాధారణ మెజారిటీకి కొద్ది దూరంలో ఆగిపోవడమే కాదు..

ప్రతిపక్ష కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమికి మెరుగైన సీట్లు దక్కాయి. ఇలాంటి పరిస్థితుల్లో లోక్ సభ స్పీకర్ పదవి అత్యంత కీలకం. బీజేపీ సారథ్యంలోని ప్రభుత్వంలో కీలక పదవులు దక్కాలంటే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నేపథ్యం ఓ పెద్ద అర్హత. గవర్నర్ వంటి పదవులు సంఘీయులకే దక్కుతాయి.

అలాంటిది కీలకమైన పరిస్థితుల్లో లోక్ సభ స్పీకర్ అంటే.. మరో చాన్స్ ఉండదు. కాగా, ఇటీవల స్పీకర్ గా మరోసారి ఓం బిర్లాకే అవకాశం ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ఈ పదవి ఎవరికి దక్కుతుందోనని కొద్ది రోజుల పాటు సస్పెన్స్ నెలకొంది. ఓ దశలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పేరు ప్రముఖంగా వినిపించింది.

టీడీపీ.. బీజేపీ వయా కాంగ్రెస్ పురంధేశ్వరి దివంగత మహా నటుడు, మాజీ సీఎం ఎన్టీఆర్ కుమార్తె. ఆమెది టీడీపీ నేపథ్యం. అయితే, తన తండ్రిని పదవీచ్యుతుడిని చేశాక.. చంద్రబాబు నాయుడుతో విభేదాల రీత్యా ఆ పార్టీకి దూరంగా ఉన్నారు. 2004 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ లో చేరారు. 2014 వరకు కేంద్రంలో మంత్రిగా పనిచేశారు. ఏపీ విభజనతో కాంగ్రెస్ కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఇదే నేపథ్యం పురంధేశ్వరికి బీజేపీలో మరింత ఉన్నత పదవులు దక్కేందుకు అడ్డంకిగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పురంధేశ్వరికి ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, బీజేపీ మహిళా మోర్చా పదవులు ఇచ్చినా.. పదేళ్ల నుంచి ప్రభుత్వంలో పదవులు మాత్రం దక్కలేదు. ఇటీవలి ఎన్నికల్లో ఆమె రాజమహేంద్రవరం నుంచి ఎంపీగానూ గెలిచారు. కేంద్ర కేబినెట్ లోనూ చోటివ్వలేదు. ఇక డిప్యూటీ స్పీకర్ పదవిని బీజేపీ మిత్రపక్షానికి కేటాయించే ఆలోచన ఉంది. మరి పురంధేశ్వరిని పార్టీ బాధ్యతల్లోనే కొనసాగిస్తారా? లేక మున్ముందు కేబినెట్ లో చోటిస్తారా? అనేది చూడాలి.

# పంచాయితీరాజ్ శాఖకు అవార్డుల పంటలు

కాకినాడ, మే 14, ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ పాలన పరంగా తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు సంచలనంగా మారాయి. ముఖ్యంగా ఆయన ఆద్వర్యం లో నడుస్తున్న పంచాయితీ రాజ్ శాఖ లో అద్భుతాలు జరుగుతున్నాయి. 2024 వ సంవత్సరం లో దేశం లోనే 24 వ స్థానంలో ఉన్నటువంటి పంచాయితీ రాజ్ శాఖ, పవన్ కళ్యాణ్ చేపట్టిన అద్భుతమైన సంస్కరణల కారణంగా మొదటి స్థానానికి చేరుకొని సంచలనం సృష్టించింది. గడిచిన 23 నెలల్లో ఈ శాఖకు 19 నేషనల్ అవార్డ్స్ వచ్చాయి, ఇది సాధారణమైన విషయం కాదు. గతంలో ఎప్పుడూ కూడా ఇలాంటివి జరగలేదు. నిజాయితీ తో పని చేసే నాయకుడు సాధించే ఫలితాలు ఎంతటి అద్భుతంగా ఉంటాయో చెప్పడానికి ఇదొక నిదర్శనం అని చెప్పొచ్చు. ప్రతీ నెల ఈ శాఖకు ఏదో ఒక అవార్డు వస్తూనే ఉంది. అయితే ఇప్పటి వరకు వచినటువంటి ఆ 19 అవార్డులు ఏంటో ఒకసారి చూద్దాం పదండి:సీఎం చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజగవర్గాన్ని దేశం లోనే టాప్ 3 పంచాయితీగా గుర్తించారు. అందుకు గుర్తుగా నానాజీ దేశముఖ్ పురస్కార్ అనే అవార్డుని అందించారు. అదే విధంగా విశాఖపట్నం జిల్లాకు చెందిన శృంగవరం అనే పంచాయితీ కి దేశం లోనే మొదటి స్థానం దక్కింది. ‘పంచాయత్ విత్ గుడ్ గవర్నెన్స్’ జాబితాలో ఈ అవార్డు ని కేటాయించారు. అదే విధంగా చిత్తూరు జిల్లాలోని కందులపల్లి గ్రామా పంచాయితీ కి ‘క్లైమేట్ యాక్షన్ స్పెషల్ పంచాయత్’ క్యాటగిరీ లో మొదటి స్థానం దక్కింది. చిత్తూరు జిల్లాలో ఇలాంటి పంచాయితీలు ఎన్నో అభివృద్ధి చెందడం వల్ల ‘పంచాయత్ క్షమత నిర్మాణ్ సర్వోత్తమ్ సంస్థాన్ పురస్కార్’ అనే మరో జాతీయ అవార్డు దక్కింది. ఇకపోతే కేవలం ఈ ఒక్క నెలలోనే మరో మూడు జాతీయ పురస్కారాలు దక్కాయి.ఆత్మా నిర్భర్ పంచాయత్ స్పెషల్ అవార్డు క్యాటగిరీ లో చిత్తూరు జిల్లాకు చెందిన కానీపాకం కి 2 వ స్థానం లో నేషనల్ అవార్డు దక్కింది. కానీపాకం లో ఈ స్థాయి అభివృద్ధి గతంలో ఎప్పుడూ కూడా జరగలేదు. ఇలా వివిధ శాఖల్లో పంచాయత్ రాజ్ కి జాతీయ అవార్డుల వెల్లువ కురుస్తూనే ఉంది. దేశం లోనే ప్రస్తుతం ప్రతీ ఒక్కరు పంచాయత్ రాజ్ శాఖ ని ఒక రోల్ మోడల్ గా తీసుకొని అభివృద్ధి చేసే పరిస్థితి కి ఈ శాఖ ని తీసుకొచ్చాడు పవన్ కళ్యాణ్. రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ ఈ శాఖలో ఇంకెన్ని అద్భుతాలు సృష్టిస్తాడో చూడాలి. మరోపక్క సీఎం చంద్రబాబు నాయుడు కూడా పవన్ కళ్యాణ్ పంచాయత్ రాజ్ శాఖని వృద్ధి చేస్తున్న విధానం పై ప్రశంసల వర్షం కురిపిస్తూ పవన్ కళ్యాణ్ కి అభినందనలు తెలియజేసారు.

# గోదావరి జిల్లాల్లో యంగ్ లీడర్లు...

ఏలూరు, మే 14, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే సభ్యత్వ నమోదును స్పీడప్ చేసింది జనసేన పార్టీ. అయితే అనారోగ్యం, సర్జరీ కారణంగా రెస్ట్ తీసుకుంటున్న పవన్ కల్యాణ్..పార్టీ ఇంచార్జ్‌ల మార్పులు, చేర్పులపై కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జనసేనకు కంచుకోట లాంటి ఉమ్మడి గోదావరి జిల్లాల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఆయన వ్యూహ రచన చేస్తున్నట్లుగా చెబుతున్నారు. ఇందులో భాగంగానే ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని నియోజకవర్గ ఇంచార్జ్ మార్పుపై పవన్ సీరియస్‌గా ఫోకస్ పెట్టినట్లు టాక్. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో కనీసం ముగ్గురు కొత్త ముఖాలకు..ఈ సారి కొత్తగా ఇంచార్జ్‌లుగా అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి.ముఖ్యంగా గోపాలపురం, చింతలపూడి నియోజకవర్గాల్లో పాత ఇంచార్జ్‌లను మార్చి కొత్త వారికి బాధ్యతలు ఇస్తారని జోరుగా ప్రచారం సాగుతోంది. గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్‌గా ఉన్న సువర్ణరాజును తొలగించి మహిళా నేత ఫాతిమారాణికి అవకాశం ఇవ్వొచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అలాగే చింతలపూడి నియోజకవర్గంలో మేక ఈశ్వరయ్యను తప్పించి ఓ ఎన్నారైకి ఇంచార్జ్ పోస్ట్ ఇస్తారని..ఆయన దూకుడుతో పార్టీని పటిష్టం చేసేలా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తుంది.సామాజిక సమీకరణాలతో పాటు, ఈ సారి కొత్త ఇంచార్జ్‌ల ఎంపికలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని జనసేన అధినేత భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆచంట, తణుకు నియోజకవర్గాల్లోనూ కొత్త ఇంచార్జ్‌ల నియామకంపై జన సైనికులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే పనితీరు బాగున్న వారికే పట్టం కట్టాలని పవన్ గట్టి పట్టుదలతో ఉన్నారట. ఇంచార్జ్‌ల మార్పునకు ప్రధానంగా రెండు అంశాలను ప్రామాణికంగా తీసుకుంటున్నారట. ఒకటి నియోజకవర్గంలో వారి పనితీరు, రెండోది సభ్యత్వ నమోదులో చూపిన చొరవ. ఎవరు పార్టీ కోసం కష్టపడి జనాల్లోకి వెళ్తున్నారో వారికే బాధ్యతలు దక్కనున్నాయనే ప్రచారం జరుగుతుంది.ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు ఇప్పటికే నియోజకవర్గాల వారీగా ఉన్న పరిస్థితులను, ఇంచార్జ్‌ల మార్పు అవసరాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారట. పవన్ కల్యాణ్ స్వల్ప అనారోగ్యంతో ఉన్నప్పటికీ, పార్టీ భవిష్యత్తు దృష్ట్యా ఈ కూర్పుపై సీరియస్‌గా చర్చిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

కూటమి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న జనసేన, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ తన సత్తా చాటాలని భావిస్తోంది. ఈ ప్రక్షాళన ద్వారా క్యాడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపి, క్షేత్రస్థాయిలో పార్టీని తిరుగులేని శక్తిగా మార్చడమే పవన్ అసలు లక్ష్యంగా కనిపిస్తోంది. త్వరలోనే ఈ కొత్త ఇంచార్జ్‌ల జాబితాపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

# ఒంగోలులో దారుణం:

## లాడ్జిలో అంధురాలైన ప్రభుత్వ ఉద్యోగిని గొంతు కోసి హత్య



ఒంగోలులో దారుణం జరిగింది. ఇరిగేషన్ శాఖలో పనిచేస్తున్న అంధురాలు ఆదిలక్ష్మి ఓ లాడ్జిలో హత్యకు గురైంది. ట్టణంలోని డిపో సెంటర్ సమీపంలో ఉన్న శ్రీరామ్ లాడ్జిలో ఓ మహిళ గొంతు కోసి హత్యకు గురైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతురాలు ఆదిలక్ష్మి అని, ఆమె అంధురాలని పోలీసులు గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆదిలక్ష్మి ఒంగోలులోని ఇరిగేషన్ శాఖలో ఉద్యోగిగా పనిచేస్తోంది. రెండు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి చేరుకోకపోవడంతో భర్త మల్లికార్జున్ ఒంగోలు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా ఆదిలక్ష్మి వెంకటరమణ అనే వ్యక్తితో కలిసి డిపో సెంటర్ వద్ద ఉన్న శ్రీరామ్ లాడ్జిలో దిగినట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని లాడ్జి గదిని తెరిచి చూడగా ఆదిలక్ష్మి రక్తపు మడుగులో మృతిచెందిన స్థితిలో కనిపించింది. ఆమె గొంతు కోసి హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన ఎస్పీ.. "భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రత్యేకంగా మూడు పోలీసు బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టాం. లాడ్జిలో మహిళ మృతదేహం లభించింది. ఆమెతో కలిసి ఉన్న వెంకటరమణ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతడి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి" అని తెలిపారు. పోలీసులు లాడ్జి సిబ్బందిని ప్రశ్నిస్తూ, సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. హత్యకు గల కారణాలపై ఇంకా స్పష్టత రాలేదని, అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు

# యార్నగూడెం లో రోడ్డు ప్రమాదం..ఒకరు మృతి



కాకినాడ తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం యర్నగూడెం లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ను టిప్పర్ లారీ ఢీకొట్టింది. బస్సు రాజాం నుంచి విజయవాడ వెళుతున్న శ్రీ వెంకటరమణ ట్రావెల్స్ గా గుర్తించారు,. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. 15 మందికి గాయాలు అయ్యాయి. పోలీసులు క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో చిన్నారులు ఎక్కువగా ఉండడంతో పోలీసులు అలెర్ట్ అయ్యారు. స్వల్ప గాయాలతో చిన్నారులతో రోడ్డుపై ఉన్న మరికొంత ప్రయాణికులు వుండిపోయారు.

రోడ్డు ప్రమాదం పై ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు స్పందించారు. మృతి చెందిన వారికి ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందుతాయని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. గాయపడిన వారు ధైర్యంగా ఉండాలని కోరారు. బస్సులో మిగిలిన ప్రయాణికులను వెంటనే వేరే బస్సులో ఎక్కించి పంపించే విధంగా చర్యలు చేపట్టాలని సి ఐ నాయక్ ను ఆదేశించారు.

# బెంగాల్ రాజకీయాల్లో నందిగ్రామ్ రెండో అంకం

కోల్ కత్తా,మే 14, పశ్చిమ బెంగాల్ రాజకీయం ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో సువేందు అధికారి అటు మమతా బెనర్జీ సొంత గడ్డ భవానీపూర్‌లోనూ, ఇటు తన కంచుకోట నందిగ్రామ్‌లోనూ ఘనవిజయం సాధించి జెయింట్ కిల్లర్ గా నిలిచారు. అయితే, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు.. ఏదో ఒక సీటుకు రాజీనామా చేయాల్సి ఉండటంతో, ఆయన భవానీపూర్‌ను అట్టి పెట్టుకుని నందిగ్రామ్ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఇప్పుడు నందిగ్రామ్‌కు ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ స్థానం ఇప్పుడు మమతా బెనర్జీకి రాజకీయ పునర్వైభవం కోసం, మరో అగ్నిపరీక్ష కోసం వేచి చూస్తోంది.ఎమ్మెల్యేగా ఓడిపోయిన మమతా బెనర్జీకి, పార్టీని తిరిగి గాడిలో పెట్టాలంటే అసెంబ్లీలో అడుగుపెట్టడం అనివార్యం. ప్రస్తుతం ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీ ఎంపీగా ఉన్నారు. అసెంబ్లీకి వెళ్లలేరు. దీదీ స్వయంగా సభలో ఉంటేనే టీఎంసీ శ్రేణుల్లో ఉత్సాహం పెరుగుతుంది. అయితే, నందిగ్రామ్ నుంచి పోటీ చేయడం ఆమెకు ఒక పెను సవాల్. 2021లో ముఖ్యమంత్రిగా ఉండి కూడా అక్కడ సువేందు చేతిలో ఓటమి పాలైన ఆమెకు, ఇప్పుడు అధికారం లేని స్థితిలో, విపక్ష నేతగా అక్కడికి వెళ్లడం అంటే కత్తి మీద సామే అని భావిస్తున్నారు.నందిగ్రామ్ అనేది కేవలం ఒక నియోజకవర్గం కాదు, అది బెంగాల్ పోరాట పటిమకు చిహ్నం. సువేందు అధికారి అక్కడ తన పట్టును నిరూపించుకున్నారు. ఇప్పుడు ఆయన ముఖ్యమంత్రిగా ఉండి, తన అభ్యర్థిని అక్కడ నిలబెడితే ప్రభుత్వం ఉన్న అడ్వాంటేజ్ బీజేపీకి అనుకూలంగా ఉండే అవకాశం ఉంది. ఈ తరుణంలో మమత అక్కడ పోటీ చేసి మళ్లీ ఓడిపోతే, ఆమె రాజకీయ భవిష్యత్తు , టీఎంసీ మనుగడ మరింత క్లిష్టంగా మారుతుంది. అందుకే ఆమె సేఫ్ సీటు కోసం చూస్తారా లేక నందిగ్రామ్ సవాల్‌ను స్వీకరిస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది. మమతా బెనర్జీ సహజంగానే పోరాట యోధురాలు. ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలనే పట్టుదల ఆమెలో ఉన్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. బీజేపీ 207 సీట్ల భారీ మెజారిటీతో అధికారంలో ఉండటం, రాష్ట్రవ్యాప్తంగా టీఎంసీ క్యాడర్ నైరాశ్యంలో ఉండటం ఆమెకు ప్రతికూలాంశాలు. ఒకవేళ ఆమె నందిగ్రామ్‌లో రిస్క్ చేయకూడదని భావిస్తే ఆమె పోటీ చేసే అవకాశం ఉండదు.

సువేందు అధికారి తన వ్యూహాన్ని చాలా స్పష్టంగా అమలు చేస్తున్నారు. తాను నందిగ్రామ్‌ను వదులుకున్నప్పటికీ, అక్కడి ప్రజలకు తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని, తన వారసుడిని గెలిపించుకోవడం ద్వారా మమతకు మళ్లీ చుక్కలు చూపిస్తానని ఆయన బహిరంగంగానే సవాల్ విసురుతున్నారు. ఆరు నెలల్లో జరగబోయే ఈ ఉపఎన్నిక బెంగాల్ రాజకీయాల్లో కీలక పోరాటంగా మారబోతోంది. మమతా బెనర్జీ అసెంబ్లీలో అడుగుపెట్టకపోతే, బెంగాల్‌లో టీఎంసీ ప్రాభవం క్రమంగా తగ్గిపోయే ప్రమాదం ఉంది. నందిగ్రామ్ మరోసారి యుద్ధభూమిగా మారబోతోంది. మమతా బెనర్జీ తీసుకునే నిర్ణయం ఆమె పార్టీ భవిష్యత్తును నిర్ణయించనుంది. ఆ బెంగాల్ అసెంబ్లీలో దీదీ గళం వినబడాలంటే ఆమె ఈ గండం గట్టెక్కక తప్పదు

# నీట్ గా లీక్ చేసేశారు...

జైపూర్, మే 14,ఎంబీబీఎస్, బీడీఎస్ వంటి వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే అర్హత పరీక్ష నీట్ 2026ను రద్దుచేశారు. పరీక్షకు రెండు రోజుల ముందే ప్రశ్నాపత్రం లీక్ కావడంతో కేంద్ర ప్రభుత్వం సూచనలతో ఎన్టీఏ రద్దుచేసిన సంగతి తెలిసిందే. అయితే, తొలుత ఈ పరీక్షా పత్రాన్ని పుణేకు చెందిన అనుమానితుడు నుంచి ఓ విద్యార్థి కొనుగోలు చేశాడు. అతడు రూ.10 లక్షలకు కొని, దానిని రూ.15 లక్షలు తిరిగి అమ్మినట్టు సీబీఐ దర్యాప్తులో వెల్లడయ్యింది.ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణలతో యూజీ నీట్ 2026ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మంగళవారం రద్దుచేసింది. ఈ ప్రభావం 22 లక్షల మంది విద్యార్థులపై పడింది. ఈ కుంభకోణం మహారాష్ట్రలోని నాసిక్‌లో ప్రారంభమైంది. అక్కడ పేపర్ మొదటి డిజిటల్ కాపీ బయటపడింది. నివేదికల ప్రకారం.. పుణేకు చెందిన అనుమానితుడి నుంచి లీక్ అయిన పేపర్‌ను కొనుగోలు చేసి, ఆపై దానిని రూ. 5 లక్షల లాభంతో విక్రయించాడనే ఆరోపణలపై నాసిక్‌కు చెందిన శుభమ్ ఖైర్నార్‌ను సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అదుపులోకి తీసుకుంది.మహారాష్ట్ర తర్వాత హర్యానాలోని గురుగ్రామ్, రాజస్థాన్‌లోని ప్రధాన కోచింగ్ సెంటర్ జైపూర్, సికార్ అలాగే జమ్మూ కశ్మీర్, బీహార్, కేరళతో సహా అనేక రాష్ట్రాలకు వ్యాపించింది. నాసిక్‌లోని ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన 30 ఏళ్ల శుభమ్ ఖైర్నార్ బీఏఎంఎస్ విద్యార్థి. లీకైన నీట్ పర్‌ను పుణేకు చెందిన అనుమానితుడి నుంచి రూ.10 లక్షలకు కొనుగోలు చేసి హర్యానాలోని ఓ వ్యక్తికి? రూ.15 లక్షలకు విక్రయించి రూ.5 లక్షల లాభం పొందినట్లు ఆరోపణలు వచ్చాయి. ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ అప్లికేషన్ ద్వారా పేపర్ సర్క్యులేట్ అయిందని నివేదికలు చెబుతున్నాయి.మంగళవారం మధ్యాహ్నం శుభమ్‌ను సీబీఐ అదుపులోకి తీసుకుంది. తనను గుర్తించకుండా జుత్తు కత్తిరించి తన రూపురేఖలను మార్చుకున్నాడని దర్యాప్తు అధికారులు తెలిపారు. అయితే, అధికారుల ముందు అతడి ప్రయత్నాలు ఫలించలేదు. సాంకేతికత సాయంతో అతడిని గుర్తించారు. అతడ్ని అదుపులోకి తీసుకున్న తరువాత... తండ్రి మధుకర్ ఖైర్నార్ తన కొడుకుపై వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవని పేర్కొన్నారు. పేపర్ లీక్ రాకెట్‌తో శుభమ్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు. కానీ, నిజానిజాలు నిగ్గుతేల్చేందుకు నిష్పక్షపాతంగా, సమగ్రంగా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.పేపర్ లీక్‌లో పోర్టబుల్ స్కానర్‌లు, క్లిష్టమైన టెలిగ్రామ్ నెట్‌వర్క్, షాడో సర్వర్‌లతో సహా అధునాతన సాంకేతికతలను ఉపయోగించినట్టు నివేదికలు పేర్కొన్నాయి. నివేదికల ప్రకారం, పరీక్షకు దాదాపు 45 గంటల ముందు పేపర్ సర్క్యులేట్ అయ్యింది. కేరళలో చదువుతున్న సికార్ విద్యార్థి హాస్టల్ నడుపుతున్న తన తండ్రికి "గెస్ పేపర్" పీడీఎఫ్ పంపినట్లు ఆరోపణలు రావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.పరీక్ష రోజు ఉదయం హాస్టల్‌లో ఉండే విద్యార్థులకు పేపర్ ఇచ్చేందుకు ప్రయత్నించగా.. వారు అప్పటికే సెంటర్లకు వెళ్లిపోయారని సమాచారం. పరీక్ష ముగిసిన తర్వాత, పేపర్‌ను కెమిస్ట్రీ, బయాలజీ లెక్చరర్లకు చూపించడంతో 108 కెమిస్ట్రీ ప్రశ్నలకు 45, 204 బయాలజీ ప్రశ్నలకు 90 అసలు పరీక్ష పేపర్‌తో సరిపోలింది. సికార్‌లోని కొన్ని కోచింగ్ కేంద్రాలు గెస్ పేపర్స్ ఉపయోగించి నీట్‌కు సిద్ధం కావాలని కోరినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. కొందరికి పీడీఎఫ్ కాపీలు అందగా, మరికొందరికి లీకైన పేపర్‌కి సంబంధించిన అసలు కాపీలు ఇచ్చినట్లు సమాచారం.ఫిర్యాదు చేయడానికి ఉపాధ్యాయులు ప్రయత్నించినా.. సికర్ పోలీసులు కేసు నమోదు చేయడానికి నిరాకరించారు. దీంతో వారు నేరుగా ఔంకి మెయిల్ పంపడంతో ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎః)కి సమాచారం అందించింది. చివరకు రాజస్థాన్ పోలీసులు రంగంలోకి దిగి, దర్యాప్తు చేపట్టడంతో గుట్టు బయటపడింది.

# దేశంలో వేల కోట్ల లీటర్ల పెట్రోల్-డీజిల్ వాడకం

న్యూఢిల్లీ మే 14, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ టీవీలో హైదరాబాద్ పర్యటన సందర్భంగా దేశ ప్రజలకు కొన్ని కీలక సూచనలు చేశారు. అందులో ఇంధన పొదుపు ఒకటి. ప్రస్తుతం నెలకొన్న అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో ఇంధన వినియోగం తగ్గించాలని సూచించారు. వర్క్ ఫ్రం హోం చేయాలన్నారు. ప్రధానమంత్రి పిలుపునిచ్చిన నేపథ్యంలో, తన కాన్వాయ్‌లో ఉపయోగించే వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని ఆదేశించారు.

ప్రభుత్వ వర్గాలు తెలిపినట్లుగా, ఇది సాధారణ పెట్రోల్-డీజిల్ వాహనాలను తగ్గించి, ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వాడకాన్ని పెంచడానికి దిశానిర్దేశం. భారతదేశంలో వార్షికంగా 2 వేల కోట్ల లీటర్ల పెట్రోల్-డీజిల్ వాడకం జరుగుతున్న నేపథ్యంలో, ఇటువంటి చర్యలు లక్షలాది కోట్ల రూపాయల ఆదాను తీసుకొస్తాయని నిపుణులు అంచనా. పొదుపు తన నుంచే మొదలు పెట్టాలని మోడీ కీలక ఆదేశాలు ఇచ్చారు.స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్ పీ జీ) ఈ ఆదేశాన్ని అమలు చేస్తూ, ప్రధాని భద్రతా ప్రోటోకాల్‌కు ఎటువంటి భంగం రాకుండా చూస్తోంది. అధునాతన ఈవీలు గట్టి బాడీలు, రాడార్ సెన్సార్లు, డ్రోన్ డిటెక్షన్ వంటి ఫీచర్లతో సిద్ధమవుతాయి. ఇది మాత్రమే కాకుండా, కాన్వాయ్‌లో 30-40 వాహనాలను 15-20కి తగ్గించడం ద్వారా రోడ్డు ట్రాఫిక్‌ను సులభతరం చేస్తుంది.ఈ చర్య ఇంధన ఆదాతో పాటు పర్యావరణానికి లాభదాయకం. ఒక ఈవీ వాహనం సంవత్సరానికి 5-7 టన్నుల అూ2 ఉద్గారాలను తగ్గిస్తుంది. భారతదేశం 2030 నాటికి 30 శాతం ఈవీలకు మారాలనే లక్ష్యంలో కేంద్రం చర్యలు చేపట్టింది.

ఆర్థికంగా, పెట్రోల్ ధరలు రూ.100కి పైబడిన ఈ సమయంలో, కాన్వాయ్ ఖర్చు 40 తగ్గుతుంది.

ఈ నిర్ణయం దేశవ్యాప్త ఈవీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను వేగవంతం చేస్తుంది, ముఖ్యంగా ఛార్జింగ్ స్టేషన్లు, బ్యాటరీ టెక్నాలజీలో పెట్టుబడులు పెరుగుతాయి. సవాళ్లుగా రహస్యత, ఛార్జింగ్ సమయాలు, సైబర్ సెక్యూరిటీ మిగిలాయి. అయినప్పటికీ, ఇది ప్రభుత్వ వాహనాలు, పౌరుల వాహనాలకు ఆదర్శంగా మారి, 'గ్రీన్ మొబిలిటీ'కి ఊతమిస్తుంది.

# బండి చుట్టూ రాజకీయం...



హైదరాబాద్,మే 14, తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు మునుపెన్నడూ లేని విధంగా అత్యంత వ్యక్తిగత స్థాయికి చేరుకున్నాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు ఇప్పుడు కేవలం ఒక నేరపూరిత దర్యాప్తుగా మిగలకుండా, రాష్ట్రంలో రాజకీయ సెగలు పుట్టిస్తోంది. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, శేరిలింగంపల్లి వంటి ప్రధాన ప్రాంతాల్లో బండి భగీరథ్ పరారీ అంటూ వెలిసిన పోస్టర్లు ఈ వివాదాన్ని మరో స్థాయికి తీసుకెళ్లాయి. అసలు ఈ పోస్టర్లు ఎవరు వేశారు? దీని వెనుక ఉన్న రాజకీయ శక్తులు ఏవి? అన్నది పక్కన పెడితే, ప్రత్యర్థిని దెబ్బతీయడానికి కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.ఈ వ్యవహారం రెండు భిన్నమైన కథనాల మధ్య నలుగుతోంది. ఒక వైపు, ఒక మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగిందని, ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారని ప్రాసిక్యూషన్ చెబుతోంది. మరోవైపు, ఇది పక్కాగా ప్లాన్ చేసిన హనీ ట్రాప్ అని, రూ. 5 కోట్ల వరకు డిమాండ్ చేస్తూ బ్లాక్‌మెయిల్ చేశారని భగీరథ్ తరపున కౌంటర్ ఫిర్యాదు నమోదైంది. చట్టం తన పని తాను చేసుకుపోవాల్సి ఉండగా, సోషల్ మీడియా వేదికగా సాగుతున్న ట్రోలింగ్ ఈ కేసులో అసలు బాధితులు ఎవరో తేల్చలేనంత గందరగోళాన్ని సృష్టిస్తోంది.సాధారణంగా ఏదైనా కేసు నమోదైనప్పుడు దర్యాప్తుకు సహకరించాల్సిన బాధ్యత నిందితులపై ఉంటుంది. అయితే, బుధవారం సిట్ విచారణకు భగీరథ్ హాజరుకాలేదు. హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ పూర్తయిన తర్వాత వచ్చేలా రెండు రోజుల తరవాత వస్తానని సమాచారం పంపారు. బండి సంజయ్ రాజకీయంగా తనను ఎదుర్కోలేకనే తన కుమారుడిని బలి చేస్తున్నారని, ఇది తనపై జరుగుతున్న పొలిటికల్ హిట్ జాబ్ అని ఆరోపిస్తున్నారు. అధికార పక్షం మాత్రం.. నేరం చేసింది ఎవరైనా చట్టం ముందు సమానమేనని, బాధితురాలికి న్యాయం జరగాల్సిందేనని పట్టుబడుతోంది. మరో వైపు బీఆర్ఎస్ నేతలు బండి సంజయ్‌ను టార్గెట్ చేస్తున్నారు. ఆయన రాజీనామా చేయాలంటున్నారు. ఈ రాజకీయ యుద్ధంలో బాధితురాలి కుటుంబానికే ఎక్కువ సమస్యలు వస్తున్నాయి. రాజకీయ నాయకులు ఒకరిపై ఒకరు బురద చల్లుకునే క్రమంలో, బాధితురాలి గుర్తింపును గానీ, ఆమె మానసిక స్థితిని గానీ పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలోని కొందరు నేతలు ఈ సమస్యను పరిష్కరించడానికి వివాహం వంటి వింత సలహాలు ఇవ్వడం, దానికి టీపీసీసీ ఖండన తెలపడం వంటివి చూస్తుంటే.. ఈ అంశం ఎంతటి అయోమయానికి గురైందో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ రాజకీయాల్లో నేతలను వ్యక్తిగతంగా దెబ్బతీయడానికి వారి పిల్లలను, కుటుంబ సభ్యులను వాడుకునే సంస్కృతి పెరిగిపోవడం ఆందోళనకరమన్న అభిప్రాయం వినిపిస్తోంది. అది భగీరథ్ అయినా, మరెవరైనా.. నేరం నిరూపితమైతే చట్టపరమైన శిక్ష అనుభవించాలి. కానీ, దర్యాప్తు పూర్తికాకముందే పోస్టర్లతో వేధించడం , రాజకీయ కుట్రలంటూ తప్పించుకునే ప్రయత్నం చేయడంపై విమర్శలు వస్తున్నాయి. చివరకు కోర్టులో తేలాల్సిన అంశాన్ని వీధి పోరాటంగా మార్చడం వల్ల వ్యవస్థల పట్ల ప్రజలకు ఉన్న నమ్మకం దెబ్బతినే ప్రమాదం ఉందన్న ఆందోళనవ వ్యక్తమవుతోంది.

## అమెరికాలో 'శాండ్‌విచ్ జనరేషన్ నిరసనలు

న్యూఢిల్లీ,మే 14, (న్యూస్ పల్స్)అమెరికాలో లక్షలాది మంది తీవ్రమైన ఆర్థిక, మానసిక, వృత్తిపరమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఒకే సమయంలో వృద్ధ తల్లిదండ్రుల బాగోగులు చూసుకుంటూ, మరోవైపు పిల్లల ఆలనాపాలనలో మునిగిపోవడంతో వారి జీవితాలు సంక్లిష్టంగా మారుతున్నాయి. 'శాండ్‌విచ్ జనరేషన్'గా పిలుస్తున్న ఈ వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై ఇటీవల అమెరికా సెనేట్ కమిటీ ఆన్ ఏజింగ్ ప్రత్యేక విచారణ చేపట్టింది. వీరికి ఫెడరల్ ప్రభుత్వం నుంచి మరింత మద్దతు అవసరమని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.సెనేట్ కమిటీ చైర్మన్ రిక్ స్కాట్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా సుమారు 11 మిలియన్ల మంది అమెరికన్లు వృద్ధ తల్లిదండ్రులు, పిల్లల బాధ్యతలతో సతమతమవుతున్నారని తెలిపారు. వీరిలో ప్రతి ఐదుగురిలో ఒకరు తమ ఉద్యోగ వేళలు తగ్గించుకోవడం లేదా పూర్తిగా మానేయడం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికాలో వేతనం లేని ఈ సంరక్షణ విలువ ఏటా 600 బిలియన్ డాలర్లకు పైగా ఉంటుందని ఆయన అంచనా వేశారు.ఈ విచారణలో సెనేటర్ ఆండీ కిమ్ తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. తన తండ్రికి అల్జీమర్స్ వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత తాను కూడా 'శాండ్‌విచ్ జనరేషన్'లో చేరానని, ప్రస్తుతం ఆయన బాగోగులు చూసుకోవడానికి ఒక కేర్‌గివర్‌ను నియమించాల్సి వస్తోందని వివరించారు.ఫ్లోరిడాకు చెందిన మేగన్ మహేర్ అనే మహిళ మాట్లాడుతూ.. తన మొదటి బిడ్డ పుట్టిన కొన్ని వారాలకే తల్లికి క్యాన్సర్ అని తేలడంతో ఒకేసారి మాతృత్వం, కేర్‌గివర్ బాధ్యతలు మోయాల్సి వచ్చిందని కన్నీటి పర్యంతమయ్యారు.

# రామగుండం-మణుగూరు రైల్వే లైన్

కరీంనగర్, మే 14, ఉత్తర తెలంగాణ ప్రజల పాతికేళ్ల నిరీక్షణకు తెరపడింది. రామగుండం-మణుగూరు నూతన రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపడమే కాకుండా.. 2026-27 బడ్జెట్‌లో ఏకంగా రూ.2911.84 కోట్ల నిధులు కేటాయించింది. సుమారు 208 కిలోమీటర్ల పొడవైన ఈ రైల్వే మార్గం సింగరేణి బొగ్గు రవాణాకు కీలకమైన 'కోల్ కారిడార్'గా మారనుంది. మేడారం వంటి మారుమూల ప్రాంతాలకు అనుసంధానం కల్పిస్తూనే, భద్రాచలం-రామగుండం మధ్య ప్రయాణ దూరాన్ని 90 కిలోమీటర్ల మేర తగ్గించనుంది. ప్రస్తుతం ఈ లైన్ నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయి.ఉత్తర తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చే సరికొత్త రైల్వే ప్రాజెక్టు పట్టాలెక్కడానికి సర్వం సిద్ధమైంది. రామగుండం-మణుగూరు మధ్య రైల్వే లైన్ ఏర్పాటు చేయాలన్న పాతికేళ్ల నాటి కల ఇప్పుడు సాకారమవుతోంది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడమే కాకుండా.. పనుల వేగవంతానికి 2026-27 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌లో రూ.2911.84 కోట్ల భారీ నిధులను కేటాయించింది. దీంతో దశాబ్దాల కాలంగా సాగుతున్న ప్రజల నిరీక్షణకు తెరపడటమే కాకుండా.. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సరికొత్త బాటలు పడనున్నాయి.ఈ రైల్వే మార్గం కేవలం ప్రయాణికుల కోసమే కాకుండా.. సింగరేణి బొగ్గు గనుల ప్రాంతాలను కలుపుతూ ఒక వ్యూహాత్మక కోల్ కారిడార్‌గా రూపుదిద్దుకోనుంది. దీనివల్ల బొగ్గు రవాణా వ్యయం గణనీయంగా తగ్గడమే కాకుండా, రవాణా ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. ప్రస్తుతం భద్రాచలం నుంచి రామగుండం చేరుకోవడానికి సుమారు 286 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి ఉండగా.. ఈ కొత్త లైన్ అందుబాటులోకి వస్తే ఆ దూరం 90 కిలోమీటర్ల మేర తగ్గిపోనుంది. ఇది ఇటు సింగరేణి సంస్థకు, అటు ప్రయాణికులకు పెద్ద ఊరటనిచ్చే అంశం.మొత్తం 207.80 కిలోమీటర్ల పొడవైన ఈ నూతన బ్రాడ్ గేజ్ మార్గం పెద్దపల్లి జిల్లాలోని రాఘవాపురం వద్ద ప్రారంభమై మంథని, భూపాలపల్లి, మేడారం, తాడ్వాయి, కాటాపురం మీదుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వరకు సాగనుంది. ముఖ్యంగా ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర జరిగే మేడారం వంటి మారుమూల ప్రాంతాలకు రైలు సౌకర్యం కలగడం ఈ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన ఘట్టం. గతేడాది మే నెలలోనే భూసేకరణ ప్రకటన వెలువడగా.. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో సర్వేలు, భూపరీక్షలు పూర్తి కావడంతో పనులు వేగంగా మొదలుకానున్నాయి.ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే న్యూఢిల్లీ-చెన్నై గ్రాండ్ ట్రంక్, నాగ్‌పూర్-విజయవాడ సెక్షన్లకు ఇది ఒక బలమైన ప్రత్యామ్నాయ మార్గంగా నిలుస్తుంది. భవిష్యత్తులో దీనిని భద్రాచలం-కొవ్వూరు మార్గంతో అనుసంధానించడం ద్వారా విశాఖపట్నం పోర్టు వరకు రవాణా సౌకర్యాలను మెరుగుపరచవచ్చని అధికారులు భావిస్తున్నారు. రూ.4 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ భారీ ప్రాజెక్టును వచ్చే 10-15 ఏళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.కాగా, రామగుండం-మణుగూరు రైల్వే మార్గం ఆమోదం శుభపరిణామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మేడారం వంటి మారుమూల ప్రాంతాలకు దీనివల్ల ప్రయాణ సౌకర్యాలు మెరుగవుతాయని చెప్పారు. అనేక పర్యాయాలు కేంద్ర రైల్వే శాఖకు విన్నవించానని.. పార్లమెంట్‌లోనూ మాట్లాడినట్లు ఎంపీ ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు.

# రాధా రంగ మిత్రమండలి వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎల్ఐసీ రాంబాబు

గుడివాడ స్థానిక గుడ్లవల్లేరు మండలంలో వేమవరంలో రాధా రంగా మిత్ర మండలిలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎల్ఐసి రాంబాబును స్టేట్ రాధా రంగ మిత్రమండలి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెండు తెలుగు రాష్ట్రాల రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు పాల్గొన్నారు

బుల్లెట్ ధర్మారావు మాట్లాడుతూ రంగా అంటే ఒక సామాన్యమైన వ్యక్తి కాదు ఒక కులానికో మతాన్ని కో ఒక సామాజిక వర్గానికి సంబంధించిన వ్యక్తి కాదు అన్ని కులాలకు మతాలకు సంబంధించిన ఒక శక్తి అంటూ ఆయన తెలియజేశారు వంగవీటి మోహన రంగా ఆశయాలకు అనుగుణంగా ఈరోజు పనిచేయడానికి ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరికి కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు మన రాష్ట్రంలో దేశంలోనే కాక ఇతర దేశాలలో కూడా రంగా అభిమానులు ఆయన ఆశయాల కోసం పని చేస్తున్నారు అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ రాధా రంగ మిత్రమండలి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎల్ఐసి రాంబాబు ని నియమించడం ఎంతో గర్వకారణంగా ఉంది అంటూ ఆయనను కొనియాడారు ఆయన గతంలో 2009లో మచిలీపట్నం అసెంబ్లీ బిజెపి తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేశారు అలాగే ఏపీ శాలివాహన సంఘం కన్వీనర్గా ఏపీ ఎంబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్గా ఏపీ బీసీ సంఘం జాయింట్ సెక్రెటరీగా ఏపీ స్టేట్ అంబేద్కర్ పూలే సంఘం స్టేట్ ఫౌండర్ ఆయన కొనసాగుతున్నారు

ఎల్ఐసి రాంబాబు మాట్లాడుతూ రాధా రంగా మిత్రమండలి లో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్గా నన్ను ఎన్నుకోవడం ఎంతో ఆనందంగా ఉందంటూ ఎల్ఐసి రాంబాబు తెలియజేశారు రంగా ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తాను ఎటువంటి చిన్న సమస్య వచ్చినా కూడా మా పెద్దలు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తాను అంటూ నాకు ఈ పదవి ఇచ్చిన బుల్లెట్ ధర్మారావు మరియు రాధా రంగ మిత్రమండలి సభ్యులకు అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు

రాధా రంగా మిత్రమండలి గుడివాడ అధ్యక్షులు వడ్డే గిరి, రాధా రంగ మిత్రమండలి నాయకులు మహిళలు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# భవనం పైనుంచి పడి కార్మికుడి మృతి



మధురవాడ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ప్రక్కన నిర్మాణంలో ఉన్న ఓ భవనం పై నుండి ప్రమాదవశాత్తు పడి భవన నిర్మాణ కార్మికుడు ఉంకుల రాము(47)మృతి చెందాడు శ్రీకాకుళం జిల్లా గార మండలం శ్రీకూర్మానికి చెందిన రాము,గత కొంత కాలంగా ఇక్కడ మేస్త్రీగా పనిచేస్తున్నాడు.ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు మృతునికి డిగ్రీ చదువుతున్న కుమారుడు, కుమార్తె ఉన్నారు కుమారుడు యుగంధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ జి.బాలకృష్ణ ఆదేశాలతో ఎస్.ఐ రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పోక్సో కేసులో బండి భగీరథ్ ను అరెస్టు చేయాలి

సికింద్రాబాద్.పోక్సో కేసులో నిందితుడైన బండి భగీరథ్ ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్షంనేతలు మెట్టుగూడా కూడలి వద్ద నిరసన చేశారు. బండి సంజయ్ ని కేంద్రమంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మైనర్ అమ్మాయిపై అఘాయిత్యానికి పాల్పడిన భగీరథ్ కేంద్రమంత్రి కొడుకు కావడంతో అరెస్ట్ చేయడం లేదా అని ప్రశ్నించారు. సామాన్యులకు ఒక చట్టం, పెద్దోలకు ఒక చట్టం ఉందా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని లేని యెడల అఖిలపక్షం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# పట్టణంలో ట్రాఫిక్ పునరుద్ధరణకు పోలీస్ చర్యలు



కోదాడ పట్టణంలో ముఖ్య కూడల వద్ద ట్రాఫిక్ క్రమవృద్ధీకరణ చర్యలను ఎస్పీ నర్సింహ స్థానిక పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సామాన్య ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఉండే విధంగా ట్రాఫిక్ పునరుద్ధరణ చర్యలను పటిష్టంగా చేపట్టాలని తెలిపారు. రోడ్లు ఆక్రమించి ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి స్థానిక మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకొని సర్దుబాటు చేయాలని రోడ్లపై దుకాణ సామాగ్రి పెట్టకుండా చూడాలని ట్రాఫిక్ పోలీసులను పట్టణ పోలీసులను ఆదేశించారు. కోదాడ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ పునరుద్ధరణ కోసం ఆపరేషన్ రోప్ అనే కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ప్రజలు వాహనదారులు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని తెలిపారు. పట్టణ కేంద్రంలో వాహనాలు నడిపేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలగకుండా క్రమ పద్ధతిలో నడపాలని కోరారు. అవసరమైనచోట రోడ్డు మరమ్మతులు చేపిస్తున్నామని అన్నారు.



ఎస్పీ వెంట స్థానిక డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి పోలీసు సిబ్బంది ఉన్నారు.

# బొగ్గు గనిలోకి దిగిన మంత్రి వివేక్



బెల్లంపల్లి మంత్రి వివేక్ వెంకటస్వామి కేకే-5 గని లో కార్మికులతో కలిసి గని లోపలికి దిగారు. అక్కడ కార్మికులు పని చేసే ప్రదేశాలను పరిశీలించి, వారితో నేరుగా ముచ్చటించారు.

మంత్రి మాట్లాడుతూ కార్మికులందరూ ప్రేక్స్ పై ఇన్కమ్ ట్యాక్స్, సొంతింటి కల లాంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. బీఆర్ఎస్ హయంలో సింగరేణి సంస్థను పట్టించుకోలే. ఆర్థికంగా వాడుకున్నారె తప్ప ఒక్క గనిని కూడా ప్రారంభించలేదు. కొత్త గనులు, కొత్త ఉద్యోగాలు తీసుకొచ్చి సింగరేణీ కి పూర్వ వైభవం తీసుకువచ్చేలా, ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుంది. సింగరేణి సంస్థ కార్మికులకు రక్షణ కల్పిస్తూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి సాధించాలని అన్నారు.

## సగం కాన్వాయ్ ను కుదించుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



విజయవాడ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన కాన్వాయ్ సగానికి కుదించుకున్నారు. ?పెట్రోలు, డీజిల్ వాడకం తగ్గించాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుని అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ?జెడ్ కేటగిరీ భద్రత ఉన్న పవన్ కళ్యాణ్ తన వాహన శ్రేణిలో 50 శాతం వాహనాలు తగ్గించాలని తన భద్రత అధికారులకు స్పష్టం చేశారు అందుకు అనుగుణంగా గురువారం ఉదయం నుంచి కాన్వాయ్ లో మార్పులు చేశారు

# చంద్రబాబు కాన్వాయ్ కుదింపు

అమరావతి రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సూచించిన పొదుపు సూత్రాలు అమలవుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాన్వాయ్ కుదింపు భద్రతా సిబ్బందికి బస్సు ను కేటాయించారు. గురువారం నాడు అయన నాలుగు వాహనాలతో సచివాలయానికి వెళ్లారు. భద్రతా సిబ్బందికి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుడా కాన్వాయ్ను 4 వాహనాలకు కుదించుకున్నారు. మంత్రి నాదెండ్ల మూడు వాహనాల కాన్వాయ్తోనే సచివాలయానికి వెళ్లారు. మంత్రులు అచ్చెన్నాయుడు, లోకేష్ ఒక్కో వాహనంలోనే కేబినెట్ భేటీకి వెళ్లారు.

## శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించిన ముండ్లపాటి చంద్రశేఖర్



బ్రహ్మంగారిమఠంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా ముండ్లపాటి చంద్రశేఖర్ గురువారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా స్థానిక సోషల్ మీడియాలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల మీద వస్తున్న వార్తలకు స్వస్తి పలుకుతూ కళాశాల కరస్పాండెంట్ ఎస్ కే వల్లి గారు నాకు ప్రిన్సిపల్ గా బాధ్యతలు అప్పచెప్పారు కళాశాల కరస్పాండెంట్ ఆదేశాల మేరకు నేను నేటి నుండి కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరిస్తున్నానని నేటి నుండి నేను శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆశీర్వచనములతో మీడియా మిత్రులు పెద్దల సహాయ సహకారాలతో బ్రహ్మంగారి మఠం మండల వ్యాప్తంగా ఉన్న తల్లిదండ్రులకు విద్యార్థిని విద్యార్థులకు అందరికీ విజ్ఞప్తి చేస్తూ మా కళాశాల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ విధివిధానాలకు అనుగుణంగా నియమ నిబంధనలు పాటిస్తూ పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడం నా బాధ్యతని అంతేకాకుండా డిగ్రీ కళాశాల ద్వారా ఉద్యోగ ఉపాధి కల్పన కు అవకాశం కలిగేలాగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లతో మా కళాశాలను అనుసంధానం చేసుకొని ఇక్కడ చదివిన విద్యార్థులకు చదువు అయిపోగానే ఉద్యోగం పొందే లాగా కృషి చేస్తానని నన్ను నమ్మి నాకు ఈ అవకాశం ఇచ్చిన కళాశాల కరస్పాండెంట్ ఎస్ కే వల్లి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మండల ప్రజల సహాయ సహకారాలతో మీ అందరి సలహాలు తీసుకొని కళాశాల అభివృద్ధికి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తానని వారు తెలియజేశారు.

## బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు..

## పలువురు కార్మికులు మృతి..!!




భోపాల్, మే 14: మధ్యప్రదేశ్ దేవాస్ జిల్లాలో ఘోర విషాదం జరిగింది. జిల్లాలో టోంక్ కాలాన్ ప్రాంతంలో బాణాసంచా తయారీ కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. గురువారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటనలో ఎనిమిది మంది కార్మికులు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై సమాచారం అందగానే జిల్లా ఉన్నతాధికారులతోపాటు పోలీసులు బాణాంసంచా తయారీ కర్మాగారం వద్దకు చేరుకున్నారు.స్థానికుల సహాయంలో క్షతగాత్రులను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భారీ శబ్ధంతో ఈ పేలుడు సంభవించిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ పేలుడు దాటికి పరిసర ప్రాంతాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.

## హాస్టల్ లో మహిళ అనుమానస్పద స్థితిలో మృతి




హైదరాబాద్ మధుర నగర్ పోలీస్ స్టేషన్ పరిధి మధురానగర్ మధురానగర్ లో భార్గవి లేడీస్ హాస్టల్లో హారిక ( 40 ) బాత్రూంలో పడి అనుమానాస్పద మృతి చెందింది, ఆమె .. చనిపోయి రెండు రోజులు అయ్యి ఉంటుందని పోలీసుల సమాచారం. ఘటన స్థలానికి చేరుకున్న మధుర నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించారు. గుంటూరు కి చెందిన మృతురాలు. హాస్టల్ టెర్రస్ పైన సింగిల్ గా ఉంటున్నట్టు పోలీసులు తెలిపారు.


# 18నుంచి పెద్ది ప్రమోషన్స్




హైదరాబాద్, మే 14, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరో గా నటించిన 'పెద్ది' చిత్రం పై అభిమానుల్లో ప్రేక్షకుల్లో ఉన్నటువంటి అంచనాలు ఏ రేంజ్ అనేది ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. సంక్రాంతి తర్వాత నాలుగు నెలల నుండి సరైన సినిమా లేక ఇబ్బంది పడుతున్న బయ్యర్స్ ఈ సినిమా మీదనే బోలెడన్ని ఆశలు పెట్టుకున్నారు. అభిమానులు కూడా ఈ చిత్రం తో రామ్ చరణ్ కుంభస్థలం బద్దలు కొడుతాడు అనే బలమైన నమ్మకంతో ఉన్నారు. పాన్ ఇండియా లెవెల్ లో రంగస్థలం రేంజ్ హిట్ గా నిల్చి, వెయ్యి కోట్ల గ్రాస్ ని రాబడుతుందని అంటున్నారు. ప్రొమోషన్స్ ని కూడా ఈ నెల 18 నుండి చాలా అగ్రెసివ్ గా మొదలు పెట్టబోతున్నారు. ముందుగా 18 న ముంబై లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ని ఏర్పాటు చేయబోతున్నారు, ఆ తర్వాత భోపాల్ లో స్పెషల్ సాంగ్ ని విడుదల చేసి మ్యూజికల్ నైట్ ఈవెంట్ ని ఏర్పాటు చేయనున్నారు. ఈ ఈవెంట్ లో ఒఖీ రెహమాన్ లైవ్ పెర్ఫార్మన్స్ కూడా ఉండబోతుంది. ఇదంతా పక్కన పెడితే , ఈ చిత్రానికి సంబంధించిన ప్రీమియర్ షోస్ అప్డేట్ ఒకటి ఇప్పుడు సోషల్ మీడియా లో లీకై బాగా వైరల్ అయ్యింది. జూన్ 3 న ఇండియా వైడ్ గా ప్రీమియర్ షోస్ ని ఏర్పాటు చేయబోతున్నారు మేకర్స్. అందుకే తెలంగాణ లో ప్రీమియర్ షోస్ టికెట్ రేట్ 600 కి పెట్టుకునేలా అనుమతిని ఇవ్వాలంటూ ప్రభుత్వానికి రిక్వెస్ట్ పెట్టుకున్నారు మేకర్స్. అదే విధంగా సింగిల్ స్క్రీన్ థియేటర్స్, మల్టీ ప్లెక్స్ థియేటర్స్ కి ప్రస్తుతం ఉన్న రేట్స్ మీద 100 రూపాయిలు పెంచాల్సిందిగా కోరారు. మరి ప్రభుత్వం అనుమతి ఇస్తుందా లేదా అనేది చూడాలి. ఒకవేళ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా, హై కోర్టు ఆ అనుమతిని నిరాకరించే అవకాశాలు ఉన్నాయి. చూడాలి మరి ఏమి జరగబోతుంది అనేది. అయితే ప్రీమియర్ షోస్ కి 600 రూపాయిలు పెట్టాలనే ఆలోచన కచ్చితంగా స్వాగతించబడినది. పవన్ కళ్యాణ్ ఓజీ చిత్రానికి 800 రూపాయిల టికెట్ రేట్స్ పెట్టారు. కానీ ఈ చిత్రానికి కేవలం 600 రూపాయిలు మాత్రమే పెట్టారు . ఈ రేంజ్ హైప్ ఉన్న సినిమాకు ఇంత తక్కువ పెట్టడం వల్ల, ఫుట్ ఫాల్స్ భారీగా పెరిగే అవకాశం ఉంది, గ్రాస్ కూడా అద్భురంగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. చూడాలి మరి ఏమి జరగబోతుంది అనేది.

## జహీరాబాద్‌లో సినీ నటి వర్షిణి సందడి
## - ఇంటచ్ మొబైల్స్‌లో వివో చీ300 ఈఇ మొబైల్ లాంచ్





**జహీరాబాద్, మే 14 ప్రజా బలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో జబర్దస్త్ ఫేమ్, సినీ నటి వర్షిణి సందడి చేశారు. పట్టణంలోని ఇంటచ్ మొబైల్స్ షోరూమ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, ప్రముఖ మొబైల్ బ్రాండ్ వివో చీ300 ఈఇ మొబైల్ సేల్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి వర్షిణిని చూసేందుకు ఆసక్తి చూపించారు. షోరూమ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది. కొత్త ఫీచర్లతో విడుదలైన వివో చీ300 ఈఇ మొబైల్ వినియోగదారులను ఆకట్టుకుంటుందని వర్షిణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటచ్ మొబైల్స్ యాజమాన్యం రాహుల్ బెజుగం, వివో తెలంగాణ హెడ్ వేణు కట్ల, డిస్ట్రిబ్యూటర్ హెడ్ శ్రీకాంత్, వివో టీఎల్ అజరుద్దీన్, ఏ.ఎస్ ఎమ్ ఇస్మాయిల్, స్థానిక ప్రముఖులు, యువత, అభిమానులు పాల్గొన్నారు.

## మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్' మూవీ ట్రైలర్ లాంచ్



ఈషా ఫేం త్రిగుణ్, పాపం ప్రతాప్ ఫేం పాయల్ రాధాకృష్ణ ప్రధాన పాత్రల్లో చేస్తున్న హోల్సమ్ ఎంటర్టైనర్ 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్'. మధుదీప్ చెలికాని రచన, దర్శకత్వం వహించారు. అఊ.ఎ.ూ.ఔ బాబ్జీ సమర్పణలో లోటస్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై అరవింద్ మండెం నిర్మించారు. ఈ సినిమా టీజర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. శ్రీ వెంకట సాయి ఫిలిమ్స్ ద్వారా ముత్యాల రామ్ దాస్ ఈ చిత్రాన్ని వరల్డ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. మే 15న సినిమా గ్రాండ్ గా థియేటర్స్ లో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో త్రిగుణ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్' ఈ సమ్మర్‌లో ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేసే మంచి ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్. ట్రైలర్ చెప్పినట్టుగా మార్నింగ్ షో విషయం ఏంటో తెలియదు గానీ, టాక్ బయటకు వస్తే సినిమా గురించి మీకే తెలుస్తుంది. చాలా మంచి టీమ్‌తో కలిసి నిజాయితీగా చేసిన సినిమా ఇది. తప్పకుండా మంచి ఫలితం ఉంటుందని ఆశిస్తున్నాను. అనీష్ కురువిల్లా గారు, సుదర్శన్ గారు, వైవా హర్ష ఇలా చాలామంది ఆర్టిస్టులు ఈ సినిమాకి పనిచేశారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. మా కెమెరామెన్ రవి గారు సినిమాను చాలా బ్యూటిఫుల్‌గా తీశారు. చాలా మంచి విజువల్స్ ఉంటాయి. అరుణ్ ప్రకాష్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఇలాంటి మంచి సినిమాను విడుదల చేస్తున్న బుచ్చి గారికి, రాందాస్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. వాళ్లకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఈ సినిమాతో మంచి కలెక్షన్స్ రావాలని కోరుకుంటున్నాను. మొన్ననే ప్రధాని మోదీ గారు 'వర్క్ ఫ్రమ్ హోమ్' చేయమని మళ్లీ ట్రెండ్ మొదలుపెట్టారు. ఆ రకంగా ఈ సినిమా మంచి ట్రెండ్‌లో వస్తోంది. ఐటీ జాబ్ వదిలేసిన ఓ కుర్రాడు వ్యవసాయం చేయాలనుకుంటే తన ఇంటి నుంచి, ఫ్యామిలీ నుంచి, అలాగే తన ప్రేమించిన అమ్మాయి నుంచి ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నాడు, వాటిని ఎలా పరిష్కరించుకున్నాడు అనేది ఈ సినిమాలో చాలా వినోదాత్మకంగా చెప్పాం. తప్పకుండా అందరూ ఈ సినిమాను థియేటర్లలో చూసి ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను" అన్నారు.

డిస్ట్రిబ్యూటర్ రాందాస్ మాట్లాడుతూ.. ఈరోజుల్లో డిస్ట్రిబ్యూషన్ అనేది రిస్క్‌తో కూడుకున్న వ్యవహారం. అందులో చిన్న సినిమా అంటే ఇంకా రిస్క్ ఉంటుంది. అయితే ఈ సినిమా మాత్రం చాలా నచ్చింది. ప్రొడక్ట్ చాలా క్వాలిటీతో తీశారు. మోదీజీ గారు కూడా 'వర్క్ ఫ్రమ్ హోమ్' చేయమని ప్రోత్సహించారు. ఆయన మాట ఈ సినిమాకి మరింత బలాన్ని ఇచ్చింది. డైరెక్టర్ మధు ఈ సినిమాను చాలా అద్భుతంగా తీశారు. కెమిస్ట్రీ చాలా బాగుంటుంది. ఇది యూత్ సినిమా, సమ్మర్ సినిమా. ఈ సినిమాలో శివాజీ రాజా గారు, అనీష్ కురువిల్లా గారు, సుదర్శన్, వైవా హర్ష ఇలా పెద్ద ఆర్టిస్టులు ఉన్నారు. యువత అందరూ చూస్తే ఈ సినిమా ఖచ్చితంగా చాలా మంచిగా వర్కౌట్ అవుతుందని నమ్ముతున్నాం. మే 15న అందరూ తప్పకుండా ఈ సినిమా చూడండి. మీ అందరికీ నచ్చుతుంది" అన్నారు.

అనీష్ కురువిల్లా మాట్లాడుతూ.. ఈ సినిమాలో మంచి ఫన్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు సొసైటీకి కావాల్సిన విలువైన మెసేజ్ కూడా ఉంది. ఇలాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తాయి. అరవింద్, మధు చాలా ప్యాషన్‌తో ఈ సినిమా చేశారు. ప్రేక్షకులు తప్పకుండా ఈ సినిమాను సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను. ఇది పర్ఫెక్ట్ సమ్మర్ ఫిలిం. ఫ్యామిలీ అంతా కలిసి హ్యాపీగా ఎంజాయ్ చేయొచ్చు. స్టోరీ టెల్లింగ్ చాలా నేచురల్‌గా ఉంటుంది. ఇలాంటి సినిమా చూసి చాలా రోజులవుతుంది. తప్పకుండా మీరందరూ ఎంజాయ్ చేస్తారు.

గుండు సుదర్శన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమాతో నాకు చాలా ఎమోషనల్ అటాచ్మెంట్ ఉంది. ఇది అగ్రికల్చర్‌కు సంబంధించిన సబ్జెక్ట్. తన కన్నీటితో ఈ పంట పండించాడు. ఇలాంటి మంచి సినిమా తీయడానికి చాలా సంఘర్షణ పడ్డారు. తప్పకుండా ఈ సినిమాను అందరూ సపోర్ట్ చేసి టీమ్ అందరికీ ప్రోత్సాహాన్ని అందించాలని కోరుకుంటున్నాను. ఇది చాలా మంచి ఫీల్‌గుడ్ మూవీ. ఇది 100 శాతం ఎంటర్‌టైనర్. తప్పకుండా అందరూ థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను.

హీరోయిన్ పాయల్ రాధాకృష్ణ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకమైనది. నేను సైన్ చేసిన ఫస్ట్ ప్రాజెక్ట్ ఇదే. ఈ సినిమాను చాలా ప్యాషన్‌తో చేశాను. తప్పకుండా మీరు అందరూ సపోర్ట్ చేసి మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను.

# సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్లో 'అరెయ్ ఆపంద్రా' సినిమా ప్రెస్ మీట్ కార్యక్రమం




**హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ప్రజాబలం ప్రతినిధి:** 2026 మే 15న విడుదలవుతున్న 'అరెయ్ ఆపంద్రా' సినిమా ప్రెస్ మీట్ కార్యక్రమం సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్లో జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శకనటుడు తల్లాడ సాయికృష్ణ, నిర్మాత అశోక్ నిమ్మల, ఈ సినిమా నటించిన కమెడియన్ భద్రం, సీనియర్ నటులు కిషోర్ దాస్, వినోద్ కుమార్ నువ్వుల, ఎడిటర్ మోహన్ తదితరులు పాల్గొని, సినిమా విశేషాలను తెలియజేశారు. ఈ సందర్భంగానిర్మాత అశోక్ నిమ్మల మాట్లాడుతూ... "ఇక్కడికి విచ్చేసిన మీడియా మిత్రులందరికీ నమస్కారం. మా 'అరెయ్ ఆపంద్రా' సినిమా రేపు (మే 15న) ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ముందుగా ఈ కథ విన్నప్పుడు ఎంతగా నవ్వుకున్నానో, సినిమా పూర్తయ్యాక అవుట్‌పుట్ చూసి అంతకంటే ఎక్కువే ఆనందించాను. మా డైరెక్టర్ కమ్ హీరో సాయికృష్ణ ఈ ప్రాజెక్ట్ కోసం రాత్రింబవళ్లు కష్టపడ్డాడు. తను అనుకున్నది అనుకున్నట్లుగా తెరకెక్కించాడు. భద్రం గారి కామెడీ, కిషోర్ దాస్ గారి అనుభవం, వినోద్ గారి నటన ఈ సినిమాకు పెద్ద అసెట్స్. రేపు థియేటర్లలో ఈ సినిమా మిమ్మల్ని కచ్చితంగా అలరిస్తుందని నమ్ముతున్నాను. ప్రేక్షకులు మా సినిమాను ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను."దర్శకనటుడు తల్లాడ సాయికృష్ణ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. నా మీద నమ్మకం ఉంచి ఇంత మంచి సినిమా తీసే అవకాశం ఇచ్చిన మా నిర్మాత అశోక్ నిమ్మల గారికి ముందుగా నా కృతజ్ఞతలు. ఒక పక్క దర్శకత్వం చేస్తూ, మరో పక్క నటించడం అనేది పెద్ద ఛాలెంజ్. కానీ నా టీమ్ ఇచ్చిన సపోర్ట్ వల్లే అది సాధ్యమైంది. 'అరెయ్ ఆపంద్రా' అనే టైటిల్ ఎందుకు పెట్టామనేది మీరు రేపు థియేటర్‌లో చూసి తెలుసుకోవాలి. ఇదొక అవుట్ అండ్ అవుట్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్. ఎడిటర్ మోహన్ గారు సినిమాను ఎక్కడా బోర్ కొట్టకుండా చాలా క్రిస్ప్‌గా కట్ చేశారు. నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ ప్రాణం పెట్టి పనిచేశారు. మే 15న థియేటర్లలోకి వస్తున్నాం, మీ అందరి ఆశీస్సులు మాకు కావాలి."కమెడియన్ భద్రం మాట్లాడుతూ... "పత్రికా విలేకరులకు, మీడియా సోదరులకు నమస్కారం. 'అరెయ్ ఆపంద్రా'.. టైటిల్ క్యాచీగా ఉంది కదూ! టైటిల్‌లో ఆపంద్రా అని ఉంది కానీ, రేపు థియేటర్లలో మీ నవ్వులు మాత్రం ఎవరూ ఆపలేరు. ఈ సినిమాలో నా క్యారెక్టర్ చాలా హిలేరియస్‌గా ఉంటుంది. సాయికృష్ణ నా క్యారెక్టర్‌ను రాసిన విధానం చాలా బాగుంది. యూత్‌కి, ఫ్యామిలీస్ కి బాగా కనెక్ట్ అయ్యే సినిమా ఇది. అందరూ రేపు థియేటర్‌కెళ్లి సినిమా చూడండి, ఎంజాయ్ చేయండి."సీనియర్ నటుడు కిషోర్ దాస్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. ఈ కుర్రాళ్ల ఎనర్జీ, ప్యాషన్ చూస్తుంటే నాకు చాలా ముచ్చటేస్తోంది. ఇప్పుడున్న ట్రెండ్‌కి తగ్గట్టుగా, ప్రేక్షకులకు ఏం కావాలో తెలుసుకుని సాయికృష్ణ ఈ సినిమాను మలిచాడు. నేను ఇందులో ఒక మంచి కీలక పాత్ర పోషించాను. మంచి కంటెంట్ ఉన్న చిన్న సినిమాలను మన తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. ఈ సినిమా కూడా ఆ కోవలోనే పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను."నటుడు వినోద్ కుమార్ నువ్వుల మాట్లాడుతూ... "మీడియా వారికి నమస్కారం. 'అరెయ్ ఆపంద్రా' లాంటి మంచి టీమ్‌తో కలిసి పనిచేయడం చాలా సంతోషంగా ఉంది. నా పాత్రకు ఇందులో మంచి స్కోప్ ఉంది. తాను తీస్తున్న ప్రతి సినిమాలో మా వినోద్ ఫిల్మ్ అకాడమీ స్టూడెంట్స్ ( నటనలో శిక్షణ పొందిన విద్యార్థులు) కి అవకాశాలు ఇస్తూ ప్రోత్సహిస్తుందుకు తల్లాడ సాయి కృష్ణ కి ధన్యవాదాలు తెలిపారు... అలానే అశోక్ గారు ఎక్కడా రాజీ పడకుండా ఈ సినిమాను నిర్మించారు. రేపు విడుదలవుతున్న మా సినిమాకు మీ అందరి మద్దతు కావాలని కోరుకుంటున్నాను."ఎడిటర్ మోహన్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. డైరెక్టర్ సాయికృష్ణ సినిమాను ఎంత స్పష్టంగా షూట్ చేశారో, ఎడిటింగ్ టేబుల్ మీద కూడా అంతే క్లారిటీతో ఉన్నారు. సినిమా ఫస్ట్ ఫ్రేమ్ నుంచి లాస్ట్ ఫ్రేమ్ వరకు ఆడియన్స్‌ను ఎంగేజ్ చేసేలా గ్రిప్పింగ్ గా వచ్చింది. టెక్నికల్‌గా సినిమా చాలా బాగుంటుంది. కచ్చితంగా ఈ సినిమా అందరికీ నచ్చుతుంది. థాంక్యూ."

# ఈనెల 24న ఎక్స్ పీరియమ్ లో టాడి మ్యూజిక్ ఫెస్టివల్



**హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ప్రజాబలం ప్రతినిధి** సహజ సిద్ధమైన కల్లు, నీరా విశిష్టతను నగరవాసులకు తెలియజేసేందుకు ఈ నెల 24న నగర శివార్లలోని ఎక్స్పీరియమ్ పార్క్ లో టాడి మ్యూజిక్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్బుల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, శాసనమండలి సభ్యులు గోరేటి వెంకన్న, ఎక్స్పీరియమ్ అధినేత రామ్ దేవ్ రావు ముందడుగు తో కలిసి మాట్లాడారు. ఎన్నో ఔషధ లక్షణాలు కలిగిన కళ్ళు, నీరాపై అపోహలు తొలగించి వైన్స్ బార్ షాపులో విక్రయించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ విషయంపై ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని తెలిపారు.

## 'కెడి: ది డెవిల్' మూవీ ట్రైలర్‌తో మాస్ హంగామా షురూ



'కెడి: ది డెవిల్' ట్రైలర్ ఎట్టకేలకు రిలీజ్ అయింది. సినిమా మొత్తం థియేటర్‌ను షేక్ చేసేలా ఈ ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది. విజిల్స్ వేయించే సీన్లు, అదిరిపోయే యాక్షన్, పవర్‌ఫుల్ డైలాగులు, కళు చెదిరే విజువల్స్‌తో ట్రైలర్ ఇప్పటికే సోషల్ మీడియాలో దుమ్మురేపుతోంది.

ఇప్పటికే కర్ణాటక అంతా గర్జించేలా హైప్ క్రియేట్ చేసిన 'కెడి: ది డెవిల్'.. ఈ ఏడాది విడుదలైన యాక్షన్ సినిమాల్లో అందరి దృష్టిని ఆకర్షించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. సినిమా భారీ స్థాయి, ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌లు, పక్కా మాస్ అప్పీల్ చూసి అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. దీంతో థియేటర్లలో పూర్తి స్థాయి మాస్ ఫీస్ట్ ఇవ్వబోతుందనే అంచనాలు పెరిగిపోయాయి. దుమ్మురేపే యాక్షన్ బ్లాక్స్, గ్రిప్పింగ్ వరల్డ్, గ్రాండ్ విజువల్స్‌తో ట్రైలర్ సిల్వర్ స్క్రీన్‌పై రాబోయే హంగామాకు పవర్‌ఫుల్ గ్లింప్స్ ఇచ్చింది.

కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ నారాయణ నిర్మాతగా రూపొందిన ఈ సినిమాకు అన్ని భాషల్లోనూ అమేజింగ్ రెస్పాన్స్ వస్తోంది. ఆడియెన్స్ అందరూ ఈ కంటెంట్‌ను ఉత్సాహంగా స్వాగతిస్తూ సినిమాపై భారీ ఆసక్తి చూపిస్తున్నారు.

కన్నడలో వచ్చిన సూపర్బ్ రెస్పాన్స్‌తో జోష్‌లో ఉన్న 'కెడి: ది డెవిల్' ఇప్పుడు మరింత భారీ స్థాయిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రేక్షకుల ముందుకు రానుంది. మే 15న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైన ఈ సినిమా, మాస్ మూవీని మరో లెవల్‌కు తీసుకెళ్లబోతోంది.

# కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ కేసు ముగ్గురు నిందితుల అరెస్ట్




కరీంనగర్ లో సంచలనం సృష్టించిన పీఎంజే జ్యువెలరీ దొపిడి కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసారు. నిందితుల నుంచి పిస్టల్స్, వెహికల్స్, భారీగా ఆభరణాలు సీజ్ చేసారు. దొంగలు నగలు దోచుకొని బైకులపై మహారాష్ట్ర నుంచి బెంగాల్కు పరారైయినట్లు గుర్తించారు. ఈ దోపిడీలో 161.4 తులాల బంగారు ఆభరణాలు, 112 క్యారెట్ల వజ్రాభరణాలు కలిపి మొత్తం రూ. 82,02,000/- విలువైన ఆభరణాలు దోచుకున్నారు. ఈ ఘటనలో నలుగురు స్టాఫ్ గాయపడ్డారు. రఘునాథ్ కర్మాకర్ ఏ జగీరా సింగ్ను బుధవారం సాయంత్రం 4:00 గంటల సమయంలో వెలిచాల ఎక్స్ రోడ్ వద్ద అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు రవీష్ కుమార్ ఏ ప్రద్యుమన్ మరియు మెహతాబ్ ఖాన్లను బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకుని ట్రాన్సిట్ వారెంట్పై తీసుకువచ్చారు. బీహార్కు చెందిన ది గోల్డెన్ థీఫ్ సుబోద్ సింగ్ ఈ చోరీకి మాస్టర్ మైండ్గా గుర్తించారు పోలీసులు. చోరీలో ఐదుగురు దొంగలు పాల్గోన్నారు. ఇప్పటివరకు ముగ్గురు అరెస్ట్ అయ్యారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా చోరీలో 13 మంది పాల్గొన్నట్లు గుర్తించారు. గ్యాంగ్ లీడర్ సుబోద్ సింగ్, 10 మంది నిందితులు ఇంకా దొరకలేదు. ఈ ముఠా బీహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో జ్యువెలరీ షాపులు మరియు బ్యాంకులను లక్ష్యంగా చేసుకుని దోపిడీలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

సుభోద్ సింగ్ అనుచరుల సమాచారంతో రఘునాథ్ కర్మాకర్ మంచిర్యాలకు వెళ్లి రైలులో




చంద్రపూర్ సమీపానికి చేరుకున్నాడు. అక్కడ ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు 02-05-2026 న గడ్‌చందూర్ పరిసరాల్లో ఆరు పిస్టల్స్ మరియు మ్యాగజైన్లు అందజేశారు. అనంతరం రఘునాథ్ కర్మాకర్ ఆయుధాలతో ధర్మపురికి తిరిగి వచ్చాడు. 03-05-2026న ఉదయం ఐదుగురు నిందితులు ధర్మపురిలో వారు ఉన్న లాడ్జ్ ఖాళీ చేసి రెండు బైక్‌ల పై బయలుదేరారు. బ్యాగులను కొండ ప్రాంతంలో దాచిపెట్టి, అక్కడే వారి బైక్ నంబర్ ప్లేట్లు మార్చి, వెలిచాల ఎక్స్ రోడ్ వద్దకి చేరుకొని అక్కడ టిఫిన్ చేసి, దోపిడీ ప్రణాళికను మరోసారి చర్చించారు.

తరువాత ఉదయం 10:50 గంటలకు ఖఓఏ జ్యువెలరీ షాప్‌కు చేరుకున్నారు. ప్రణాళిక ప్రకారం రాధే ఏ అభయ్ కస్టమర్‌లా షాప్‌లోకి వెళ్లి పరిస్థితిని గమనించాడు. రాధే మెస్సేజ్ ఇచ్చిన తర్వాత మిగతా నిందితులు లోపలికి ప్రవేశించి సిబ్బందిని ఆయుధాలతో బెదిరించారు. నగలు దోచుకొనే సమయంలో స్టాఫ్ ప్రతిఘటించారు. దాంతో నిందితులు వారి వద్ద ఉన్న ఆయుదాలతో స్టాఫ్ పై కాల్పులు జరిపారు. నిందితులు షాప్ నుండి పారిపోతూ వారు షాపులో దోచుకున్న ఒక ఆభరణాల బ్యాగ్‌ను తీసుకుని పారిపోయారు. ఆందోళనలో మరో బ్యాగ్‌ను షాప్‌లోనే వదిలివేశారు. ముందుగా నిర్ణయించిన మార్గంలో ధర్మపురికి చేరుకున్నారు. సనోజ్, రాధే ఏ అభయ్, ప్రద్యుమన్ గోదావరి నది ఒడ్డున పల్సర్ బైక్‌ను వదిలి నడుచుకుంటూ నది దాటి మంచిర్యాల నుంచి రైలులో పరారయ్యారు. మరోవైపు రఘునాథ్ కర్మాకర్ ఏ జగీరా సింగ్ మరియు మిశ్రా ఆభరణాల బ్యాగ్‌తో అపాచీ బైక్‌పై గుండాల అడవి ప్రాంతానికి వెళ్లారు. అక్కడ తెలుపు రంగు క్రెటా కారులో వచ్చిన వ్యక్తులకు బ్యాగ్ మరియు బైక్ అప్పగించి సమీప రైల్వే స్టేషన్ ద్వారా బీహార్‌కు పారిపోయారు. సాంకేతిక నిఘా ఆధారంగా ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఇప్పటివరకు 13 మంది నిందితులను గుర్తించాయి.

# తాడేపల్లిగూడెం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏసీబీ అధికారులు దాడులు.



తాడేపల్లిగూడెం పట్టణ ఎస్.ఐ పి.నాగరాజు, కానిస్టేబుల్ బాలకృష్ణ లను లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. . ఒక ప్రేమ జంట పెళ్లి వ్యవహారంలో బెదిరించి 70 వేలు డబ్బులు అడిగినట్లుగా సమాచారం. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులను బాధితులు ఆశ్రయించారు. ప్రస్తుతం తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్లో ఏసీబీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు.

# భర్తపై పోక్సో కేసు.. విడుదల చేయాలంటూ టవర్ ఎక్కిన యువతి




ఒక జంట ఇంటి నుంచి పారిపోయి పెళ్లి చేసుకున్నారు. యువతి తల్లి ఫిర్యాదుతో యువకుడిపై కిడ్నాప్ కేసు తోపాటు పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అరెస్ట్ చేసిన ఆ వ్యక్తిని కోర్టుకు తరలిస్తుండగా ఆ యువతి సమీపంలో ఉన్న టవర్ ఎక్కింది. తన భర్తను విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. 2025 అక్టోబర్‌లో యువతీ, యువకుడు కలిసి తమ ఇళ్ల నుంచి పారిపోయారు. వారిద్దరూ పెళ్లి చేసుకున్నారు. కాగా, తన కుమార్తెను కిడ్నాప్ చేసినట్లు యువతి తల్లి ఫిర్యాదు చేసింది. ఆ సమయంలో యువతి మైనర్ కావడంతో కిడ్నాప్‌తో పాటు పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ వ్యక్తిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. మరోవైపు మే 12న జైలులో ఉన్న ఆ వ్యక్తిని కేసు విచారణ కోసం కోర్టుకు తరలించారు. ఈ సమాచారం తెలుసుకున్న ఆ యువతి, పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న హై టెన్షన్ ట్రాన్స్‌మిషన్ టవర్ ఎక్కింది. తన భర్తను విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేసింది. ఇది తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. ఆ యువతికి నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. ఫలితం లేకపోవడంతో కోర్టు అనుమతితో ఆ వ్యక్తిని అక్కడకు తీసుకువచ్చారు. తన భర్తను చూసిన తర్వాత ఆ యువతి టవర్ నుంచి కిందకు దిగింది. ఆ తర్వాత వారిద్దరూ కౌగిలించుకుని భావోద్వేగంలో మునిగిపోయారు. అనంతరం పోలీసులు ఆ వ్యక్తిని జైలుకు తరలించారు. టవర్ ఎక్కి నిరసన తెలిపిన ఆ యువతికి నిబంధనల ప్రకారం కౌన్సెలింగ్ ఇస్తామని పోలీస్ అధికారి తెలిపారు.

# సాతులూరు వద్ద కాలేజీ బస్సు ఢీకొని ఇద్దరు యువకుల మృతి

నాదెండ్ల: మండల పరిధిలోని సాతులూరు సమీపంలో హైవేపై గురువారం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా వస్తున్న ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల బస్సు టైరు ఒక్కసారిగా పేలిపోవడంతో, డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ఎదురుగా వస్తున్న బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న పుణుగుపాడు గ్రామానికి చెందిన అశోక్ (34), సీతారామయ్య (21) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద తీవ్రత ఎంతలా ఉందంటే, ఒక వ్యక్తి బస్సు టైరు కింద పడిపోగా, అతడిని బస్సు కొంత దూరం ఈడ్చుకుంటూ వెళ్లింది. సమాచారం అందుకున్న నాదెండ్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# ఆకాశరాజు నిర్మించిన శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవ మహోత్సాహం

**తిరుపతి, 2026 మే 14**

**మే 28 నుండి జూన్ 5 వరకు నారాయణవనంలో బ్రహ్మోత్సవాలు**

**మే 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం**

**మే 27న అంకురార్పణంజూన్ 4న కల్యాణోత్సవం**

**జూన్ 5న చక్రస్నానంతో ముగింపు**

శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి దివ్య క్షేత్రమైన నారాయణవనంలో వార్షిక బ్రహ్మోత్సవాలు మే 28 నుండి జూన్ 5వ తేదీ వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నారు. మే 27న సాంప్రదాయబద్ధంగా అంకురార్పణ కార్యక్రమంతో ఉత్సవాలకు శ్రీకారం చుడనున్నారు. ఆకాశరాజు నిర్మించిన పుణ్యక్షేత్రంశ్రీ పద్మావతీ దేవి అవతరించిన పవిత్ర స్థలంగా నారాయణవనం ప్రసిద్ధి చెందింది. శ్రీ ఆకాశరాజు పుత్రకామేష్టి యాగ సమయంలో స్వర్ణహలంతో భూమిని దున్నుతుండగా పద్మంపై వెలసిన దివ్య శిశువును కనుగొని "పద్మావతి" అని నామకరణం చేశారు. అనంతరం శ్రీనివాసుడు వేటకు విచ్చేసిన సందర్భంలో పద్మావతీదేవిని దర్శించి, ఆకాశరాజు అనుమతితో సకల దేవతల సమక్షంలో వివాహం జరిగింది. ఆ దివ్య కల్యాణ ఘట్టానికి చిరస్మరణగా ఆకాశరాజు నారాయణవనంలో ఈ ఆలయాన్ని నిర్మించారు. స్వామివారి వక్షస్థలంలో శ్రీ మహాలక్ష్మీదేవి కొలువై ఉండగా, ఆలయ ప్రాంగణంలో శ్రీ పద్మావతి అమ్మవారు, శ్రీ గోదాదేవి అమ్మవార్ల సన్నిధులు భక్తులకు దర్శనమిస్తాయి. అలాగే శ్రీ కోదండరామస్వామి, శ్రీ రంగనాథస్వామి, శ్రీ రాజమన్నార్‌స్వామి ఉపాలయాలు ఈ క్షేత్ర మహిమను మరింత పెంచుతున్నాయి. మే 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంబ్రహ్మోత్సవాలకు ముందు ఆలయంలో మే 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పులు, పూజా సామగ్రి తదితరాలను పవిత్ర జలాలతో శుద్ధి చేస్తారు. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి, పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం, కుంకుమ తదితర సుగంధ ద్రవ్యాలతో తయారుచేసిన పవిత్ర ద్రావణాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేయనున్నారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పిస్తారు. బ్రహ్మోత్సవాల వాహనసేవలుబ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలపై స్వామి, అమ్మవారు విహరించి భక్తులను ఆశీర్వదించనున్నారు. మే 28 ? ధ్వజారోహణం, పెద్దశేష వాహనంమే 29 ? చిన్నశేష వాహనం, హంస వాహనంమే 30 ? సింహ వాహనం, ముత్యపుపందిరి వాహనంమే 31 ? కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనంజూన్ 1 ? మోహినీ అవతారం, గరుడ వాహనంజూన్ 2 ? హనుమంత వాహనం, గజ వాహనంజూన్ 3 ? సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనంజూన్ 4 ? రథోత్సవం, అశ్వవాహనం, కల్యాణోత్సవంజూన్ 5 ? చక్రస్నానం, ధ్వజావరోహణంజూన్ 4న స్వామివారి కల్యాణోత్సవంజూన్ 4వ తేదీ రాత్రి 8.30 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. రూ. 1000/- టికెట్‌తో గృహస్తులు పాల్గొనవచ్చు. పాల్గొనే దంపతులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డు, ఒక వడ, కుంకుమను ప్రసాదంగా అందజేయనున్నారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలుబ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీత, హరికథ, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని టీటీడీ కోరింది.

# రెడ్ ఫోర్టు బాంబు పేలుడు కేసు పదిమందిని నిందితులగా పేర్కొన్న ఎన్ఐఏ

న్యూఢిల్లీ ఢిల్లీ రెడ్ఫోర్ట్ కారు బాంబు పేలుడు కేసులో 7,500 పేజీల చార్జ్షీట్ దాఖలు చేసిన జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), పది మందిని నిందితులు గా పేర్కొంది. గతేడాది నవంబర్ 10న జరిగిన హై-ఇంటెన్సిటీ బాంబు పేలుడులో 11 మంది మృతి చెందారు. పలువురికి గాయాలు అయ్యాయి. ప్రధాన నిందితుడు డా. ఉమర్ ఉన్ నబీ (మృతి చెందాడు) సహా 10 మందిపై ఆరోపణలు నయోదయ్యాయి. తన దర్యాప్తు లో ఎన్ఐఏ , అన్సార్ గజ్వతుల్ హింద్ (ఏజీహ్ ) సంస్థతో వీరికి సంబంధం ఉన్నట్టు తేల్చింది. ఈ సంస్థ అల్-ఖైదా ఇన్ ఇండియన్ సబ్కాంటినెంట్ (ఒఖిమా) అఫ్లూట్.. 2018లో కేంద్రం ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. ఉపా యాక్టు, , భారతీయ న్యాయ సంహిత, ఎక్స్ప్లోసివ్ సబ్స్టాన్సెస్ యాక్ట్తో సహా అనేక సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు. నిందితుల్లో పలువురు వైద్యులు వున్నారు. వీరంతా ఏజీహెచ్ ఆలోచనలతో ప్రేరణ పొంది దాడి చేసినట్టు ఎన్ఐఏ నిర్ధారించింది.



# రూ. 2.58 లక్షల డ్రగ్స్ పట్టివేత.. ఎం డి ఎం ఏ, ఓ జి కుష్, చెరస్ డ్రగ్స్ ను స్వాధీనం. కారుతోపాటు ఇద్దరి అరెస్ట్..



కుత్బుల్లాపూర్ బడా బాబుల పిల్లల కు డ్రగ్స్ అమ్మకాలు జరిపి భారీగా సొమ్ము చేసుకుంటున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ బి టీం ఇద్దరు ఎస్ఐలు సిబ్బంది కలిసి అరెస్ట్ చేశారు. సూరారం కొంపెల్లి హై టెన్షన్ రోడ్ లో డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్నారని సమాచారం మేరకు ఎస్టిఎఫ్ బి టీం ఎస్సై బాలరాజు, సంధ్య లతో పాటు సిబ్బంది తనిఖీలు చేపట్టారు. పక్కా సమాచారం మేరకు ఇనోవా కారును గుర్తించి నిలిపి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో కారులో ఉన్న ప్రవీణ్ వద్ద బెంగళూరు నుంచి కొనుగోలు చేసుకుని తీసుకువచ్చిన 3.24 ఎటఎజీ డ్రగ్సును, ఎలిజర్ అలియాస్ సన్నీ వద్ద 36.90 ఓ జి కుష్ 7.73 గ్రాముల చెరస్ ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ తో పాటు టవేటో కార్ ను కూడా సీజ్ చేశారు. పట్టుకున్న డ్రగ్స్ విలువ రూ. 2.58 లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు. నిందితులను డ్రగ్స్ ను కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్ టి ఎఫ్ బి టీం లీడర్ ప్రదీప్ రావు తెలిపారు.

# నీట్ పేపర్ లీకేజీ పట్ల యూత్ కాంగ్రెస్ నిరసన



**జహీరాబాద్,మే14 ప్రజా బలం ప్రతినిధి :** నీట్ యూజీ-2026 పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీపై జహీరాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.గురువారం నీట్ పరీక్ష లీకేజీని నిరసిస్తూ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈసందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా,అసెంబ్లీ అధ్యక్షులు నరేష్ గౌడ్,పట్లోళ్ళ.నాగిరెడ్డి మాట్లాడుతూ నీట్ యూజీ-2026 నిర్వహణలో కేంద్రం విఫలమైందని విమర్శించారు.నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ వెంటనే కేంద్ర మానవ వనరులశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్‌సింగ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్షా పత్రం లీకేజీతో దేశంలోని దాదాపు 23లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం అయిందని ఆవేదన వ్యక్తంచేశారు. లీకేజీ వ్యవహారంలో ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నదని ఆరోపించారు. 2021, 2024ల్లో జరిగిన లీకేజీల నుంచి గుణపాఠం నేర్చుకోలేదని మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు పేపర్ లీకేజీలకు కేరాఫ్‌గా మారాయని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా లీకేజీ సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ బబ్లూ,ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,ప్రేమ్ సింగ్,అసెంబ్లీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,సోహేల్,ఆయా మండల అధ్యక్షులు రాఘవేందర్,సునీల్,ప్రధాన కార్యదర్శులు మోహీన్,నాయకులు సంతోష్ రెడ్డి,ఖాదర్,కార్తీక్,అక్బర్, అభిలాష్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## వరి, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.



**రంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** గురువారం రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలంలో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, లిఫ్టింగ్ తదితర పనుల పురోగతిని కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. లోడింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అందుకు అవసరమైన లారీలు, హమాలీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కాంటా వేసి మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలన్నారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాల పరిశీలనలో పారదర్శకత పాటించాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వివరాలు నమోదు చేసే రిజిస్టర్ పరిశీలించారు. వరి, మొక్కజొన్న నిల్వలో ఎటువంటి నష్టం జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యాన్ని భద్రపరిచేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులను, టార్పలిన్ లను అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్, మార్క్ ఫెడ్ అధికారి, మండల వ్యవసాయ అధికారి, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల్ టాపర్ విద్యార్థినికి ఘన సన్మానం




**ప్రజాబలం ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా** యాదగిరిగుట్ట మండలం కాచారం జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థిని దడిగే సహస్ర యాదగిరిగుట్ట మండల్ టాపర్గా పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానం ఉత్తీర్ణత 5 63 మార్కులు సాధించి యాదగిరిగుట్ట మండలం ప్రథమ స్థానం ఉత్తీర్ అయినందుకు ఈరోజు కాచారం గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ సర్పంచ్ కొండం ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాచారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అలాగే ద్వితీయ స్థానంలో 514 మార్కులు సాధించుకున్న ఎండి నూర్జాన్ కు ఇద్దరి విద్యార్థినిలకు కల్పి సన్మానించినారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థినిలు పాఠశాల గౌరవాన్ని ఉపాధ్యాయుల గౌరవాన్ని గ్రామ పేరును ఉన్నత స్థానంలో నిలిపినందుకు విద్యార్థిని లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు కష్టపడి చదివితే భవిష్యత్తు బంగారు బాటగా మారుతుందని విద్యార్థులకు విద్యార్థినులకు సూచన చేశారు ఈ కార్యక్రమంలో కాచారం ఉన్నంత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సిహెచ్ పద్మావతి ఉపాధ్యాయులు కే సత్యపాల్ రెడ్డి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తాం. ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 14 2026** కన్నాయిగూడెం99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ కార్యాలయం మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో తుపాకులగూడెం, లక్ష్మీపురం, రాజన్నపేట గ్రామాల ప్రజల నుంచి, ముప్పనపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో ముప్పనపల్లి, బుట్టాయిగూడెం, ఐలాపురం, చింతగూడెం, సర్వాయి, కంతనపల్లి, ఏటూరు గ్రామాల ప్రజల నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలో 20 లక్షల అంచనా విలువతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, సి ఆర్ ఆర్ - ప్లెయిన్ నిధులతో 60 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, డ్రైయిన్స్ లను, ముప్పనపల్లి గ్రామంలో బోరే గూడెం నుండి ఎస్టి కాలనీ వరకు ఎస్ టి ఎస్ డి ఎఫ్ 145.00 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు, సి ఆర్ ఆర్ - ప్లెయిన్ నిధులతో 115.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైయిన్స్ లను మంత్రి అనసూయ సీతక్క,ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి ప్రారంభించి, నూతన అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజల సమస్యలను వారి చెంతనే పరిష్కరించాలనే లక్ష్యంతో కన్నాయిగూడెం మండలంలో రెండు ప్రధాన కేంద్రాల్లో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ముప్పనపల్లి, దేవాదుల లక్ష్మీపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా 10 గ్రామాల సర్పంచ్ లు ఆయా గ్రామాలకు కావలసిన అభివృద్ధి పనులు స్థానిక సమస్యలను వివరించడం జరిగిందని, గ్రామస్తుల నుంచి నేరుగా వారి సమస్యలను తెలుసుకుంటూ దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడం కోసం జిల్లా కేంద్రానికి దూరంగా, వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కన్నాయిగూడెం మండల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బంది లేకుండా అధికారులే నేరుగా గ్రామాలకు తరలివచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.స్థానిక సర్పంచులు, ప్రజల నుంచి నేరుగా గ్రీవెన్స్ స్వీకరించి, సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కార మార్గాలను సూచించడం జరుగుతుందని, ఇతర సమస్యలు, సాంకేతిక ఇబ్బందులు ఉన్న సమస్యలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జోడెద్దుల వలె కలిసి పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి మనన్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి.,సంపత్ రావు, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తహసిల్దార్, యంపిడిఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## అమర్నాథ్ యాత్రికులకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు... ఆరోగ్య ధృవీకరణ పత్రాలు అందజేత.. .సూపర్డెంట్ డాక్టర్ టి. ఉషారాణి.



నాగర్ కర్నూల్ జిల్లా నుండి అమర్నాథ్ యాత్రకు వెళుతున్న భక్తులకు కావలసిన ధృవీకరణ పత్రాలు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో గురువారం నాడు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి అమర్నాథ్ యాత్రకు వెళ్ళుటకు ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్లు ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ టి. ఉషారాణి తెలిపారు. అమర్నాథ్ వెళ్తున్న యాత్రికులను స్వయంగా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపర్డెంట్ పరీక్షించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.వారికి పలు ఆరోగ్య సూచనలు చేశారు.అమర్నాథ్, కేదార్నాథ్ , చార్ ధాం వెళ్తున్న భక్తులు వారికి ఆరోగ్య ధృవీకరణ పత్రాలు అన్ని పరీక్షలు నిర్వహించి ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మోనాదేవి, డాక్టర్ నికిత,సహాయ సంచాలకులు సీజే వసంత్ కుమార్,ఆర్.ఏం.ఓ.డాక్టర్ ప్రశాంత్,నర్సింగ్ సూపర్డెంట్ మంజుల,పద్మ,హెల్ప్ డెస్క్ఇంచార్జ్ టి.యాదగిరి,నర్సింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దిగ్వాల్ వద్ద రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**జహీరాబాద్, మే 14 ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం దిగ్వాల్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. కోహిర్ ఎస్సై నరేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటకలోని గుల్బర్గా గ్రామానికి చెందిన సర్దార్ హైదరాబాద్లో ఓ వివాహ వేడుకకు హాజరై ద్విచక్ర వాహనంపై తిరుగు ప్రయాణంలో గుల్బర్గా వెళుతుండగా గురువారం ఉదయం దిగ్వాల్ గ్రామం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో సర్దార్ తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి :: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 14 2026 ములుగు** గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఫారెస్ట్ అధికారి వికాస్ మీనా తో కలిసి వరదల నిర్వహణకు నిర్వహించనున్న టేబుల్ టాప్ ఎక్సర్సైజ్, మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమాలపై కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశపు గదిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సంభవించే వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టవలసిన ముందస్తు చర్యలు, సహాయక చర్యలు,సమన్వయ విధానాలపై విస్తృతంగా సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. 15-05-2026 తేదీ శుక్రవారం రోజున నిర్వహించనున్న టేబుల్ టాప్ ఎక్సర్‌సైజ్ మరియు 18-05-2026 తేదీన సోమవారం రోజున నిర్వహించనున్న మాక్ ఎక్సర్‌సైజ్ కార్యక్రమాలకు వివేకానంద కాలనీ, కృష్ణన్ కాలనీ, పల్సాబ్‌పల్లి, ములుగు ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందని,వరదల సమయంలో చేపట్టవలసిన ఎవాక్యుయేషన్ చర్యలు, సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్స్, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానం, అత్యవసర పరిస్థితుల్లో వివిధ శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో




పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మర్పల్లి ఎం సి ఎం ఫంక్షన్ హాల్ లో నీలి శ్రీకాంత్ అన్న పిల్లల పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకులు




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మే 14(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం ఎం సి ఎం ఫంక్షన్ హాల్లో బుధవారం ప్రముఖ వ్యాపారవేతసీనియర్ యువనాయకులు ప్రజా సేవలో వాడబడుతున్న నీలి శ్రీకాంత్ అన్న పిల్లల పుట్టు పంచల నూతన వస్త్రాధారణకార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకులు పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొ చిన్నారులను ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సిరిసంపదలతో జ్ఞానముతో వర్ధిల్లాలని ఆశీర్వదించి న వికారాబాద్ బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆయనతోపాటు బి.ఆర్.ఎస్ మండల నాయకులు వివిధ గ్రామాల నాయకులు పెద్దలు సీనియర్ నాయకులు మా



విన్నపము స్వీకరించి చిన్నారులను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను అని సీనియర్ యువ నాయకులు ప్రముఖ వ్యాపారవేత నీలి శ్రీకాంత్ ధన్యవాదాలు తెలిపారు

# 161 జాతీయ రహదారిపై రైతుల రాస్తారోక్



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 14 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** అందోల్ అసెంబ్లీ నియోజకవర్గం, పుల్కల్ మండల పరిధిలోని, కొర్పోల్, గ్రామానికి చెందిన రైతులు, వరి ధాన్యం కొనుగోలు పై, జాప్యం చేస్తున్నందుకు నిరసనగా, సుల్తాన్పూర్, 161,వ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, వరి ధాన్యం కొనుగోలు జాప్యం చేస్తున్నారని, రాస్తారోకు నిర్వహించడంతో, దాదాపు రెండు గంటల పాటు, వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి, వెంటనే జోగిపేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్, అనిల్ కుమార్ సిబ్బందితో వెళ్లి, జోక్యం చేసుకొని రైతులకు నచ్చజెప్పి, వాహనాలు వెళ్ళే విధంగా చర్య తీసుకున్నారు



రాష్ట్ర గవర్నర్ ని మర్యాదపూర్వకంగా కలసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్

# వృద్ధ శ్రమంలో పుట్టినరోజు వేడుకలు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 14 2026** మంగపేట ములుగు జిల్లా మంగపేట మండలంలోని కస్తూరిబాయి మహిళా మండలి వృద్ధాశ్రమం లో వృద్ధుల సమక్షంలో చిటమట సాయి నిశాంత్ పుట్టినరోజు వేడుకలు జరుపుకొని వృద్ధులందరికీ భోజనాలు ఏర్పాటు చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు సాయి నిశాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యువత ఇలాంటి కార్యక్రమాలు పుట్టినరోజులు వేలు వేలు ఖర్చు పెట్టుకుని సంబరాలు జరుపుకునే బదులు ఇలాంటి వారికి వృద్ధాశ్రమాలకు మనం చేసే ఖర్చు వారికి ఒకరోజు భోజనం వారి కడుపునిండా పెట్టి వారి ఆశీస్సులు మనకు చెందుతే అదే మనకు శ్రీరామరక్ష మిత్రులారా ఇలాంటి పుట్టినరోజులు అనాధ పిల్లలకు వృద్ధ ఆశ్రమాలలో





జరుపుకోవాలని ప్రతి ఒక్క యువతను కోరుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు సామ్రాజ్యం తల్లిదండ్రులు పాల్గొన్నారు

# మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ ( ఏ ఎన్ ఎం ) పోస్టుల పరీక్ష ఫలితాలు విడుదల

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 14 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు మొత్తం1.931, పోస్టుల భర్తీకి ప్రొవిజినల్ జాబితాను విడుదల చేసింది ఈ పోస్టులకు 24,268,మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, 20,600,మంది కంప్యూటర్ బేస్డ్ టెస్ట్‌కు హాజరయ్యారు. హైకోర్టు ఆదేశాల మేరకు కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ సర్వీస్ వెయిటేజ్‌ను,30 మార్కుల నుంచి 20 మార్కులకు పరిమితం చేశారు,అభ్యర్థుల (సి బి టి ) మార్కులు, కాంట్రాక్ట్/ఔట్‌సోర్సింగ్ సేవలకు సంబంధించిన వెయిటేజ్, మార్కులతో కూడిన ప్రొవిజనల్ జాబితాను విడుదల చేశారు, అభ్యర్థులు తమ వివరాలను పరిశీలించి, ఏమైనా అభ్యంతరాలు ఉంటే మే 18, నుంచి మే 22,సాయంత్రం 5,గంటల వరకు,ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని అధికారుల తెలిపారు,అభ్యంతరాలు ఒక్కసారి మాత్రమే నమోదు చేసే అవకాశం ఉండటంతో అభ్యర్థులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు,అవసరమైన అన్ని పత్రాలను ఒకే పీడీఎఫ్‌గా చేసి అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు,మొత్తం పోస్టుల్లో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ విభాగంలో 1,666, పోస్టులు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో 265,పోస్టులు ఉన్నాయి ఈ నియామకాలు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల తుది తీర్పులకు లోబడి ఉంటాయని, రిక్రూట్‌మెంట్ బోర్డు, స్పష్టం చేసింది......

# కల్లు కంపౌండ్ మాకొద్దు ఖైరతాబాద్ లో మహిళల నిరసన

హైదరాబాద్ ఖైరతాబాద్ నియోజకవర్గం బంజారాహిల్స్ డివిజన్ ప్రేమ్ నగర్లో చింతల్ బస్తి నుండి సాయిబాబా గుడి రోడ్డులో కల్లు కాంపౌండ్ ఓపెన్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ బస్తీ మహిళలు, యువకులతో కలిసి భారీ స్థాయిలో ధర్నా నిర్వహించారు. ఈ రహదారి ఆనంద్ నగర్ కాలనీ, వెంకటరమణ కాలనీ ప్రజలకు ప్రధాన మార్గం కావడంతో ప్రజలకు తీవ్ర అసౌకర్యాలు, సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కల్లు కాంపౌండ్ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఖైరతాబాద్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి పాల్గొని స్థానిక ప్రజలకు మద్దతు తెలిపారు. అలాగే బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ చైర్మన్ విప్లవ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్, నవీన్, శ్రీధర్ యాదవ్, ప్రవీణ్, శివరాజ్, నరేష్ తదితర స్థానిక నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ను కలిసిన మామిళ్ళపల్లి రైతులు

తాడేపల్లి వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ను మామిళ్ళపల్లి రైతులు కలిసారు. తాము పంట నిల్వ చేసుకున్న గోడౌన్పై టీడీపీ శ్రేణులు దాడి చేయడం, రాడ్లతో గోడౌన్ తాళాలు పగలగొట్టి అరాచకం చేయడం, అడ్డుకున్న తమపై దౌర్జన్యం చేసిన తీరును జగన్కు వివరించారు.
టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మిళ్ళపల్లిలో విధ్వంసం సృష్టించిన విషయాన్ని ఫోటోలు, వీడియోలుజగన్కు చూపించారు.

# నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలి.

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.

## ఎఫ్ సీఐ, ఎస్ డబ్ల్యూసీ, నాబార్డ్, పరిశ్రమల శాఖ, తహసీల్దార్లు ఇతర శాఖల అధికారులతో సమీక్ష

రాజన్న సిరిసిల్ల జిల్లా, మే -14 (ప్రజాబలం ప్రతినిధి)జిల్లాలో నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సీఐ), స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (ఎస్ డబ్ల్యూసీ), నాబార్డ్, పరిశ్రమల శాఖ, ఎల్ డీ ఎం తహసీల్దార్లు, మార్క్ ఫెడ్, మార్కెటింగ్ శాఖ ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎఫ్ సీఐ, ఎస్ డబ్ల్యూసీ, మార్క్ ఫెడ్ తదితర శాఖల ఆధ్వర్యంలో పంట ఉత్పత్తుల నిల్వ కోసం గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. స్థలాలు







గుర్తించాలని, నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, మార్క్ ఫెడ్ అధికారి హబీబ్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ నరసింహ, నాబార్డ్ డీడీఎం దిలీప్, పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, ఎస్ డబ్ల్యూసీ, ఎఫ్ సీ ఐ అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ సూత్రాలు సప్త పరివర్తన"ను ప్రజలు ఆచరించాలి

## మాజీ ఎంపీ, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బూర నర్సయ్య గౌడ్



హైద్రాబాద్ మే 14 ;దేశ ఆర్థిక భద్రత కోసం ప్రధాని మోదీ సూచించిన "సప్త సూత్రాలు ? సప్త పరివర్తన"ను ప్రజలు ఆచరించాలని మాజీ ఎంపీ, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు.గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూదేశ ఆర్థిక భద్రత కోసం ప్రధానమంత్రి మోదీ సూచించిన "సప్త సూత్రాలు ? సప్త పరివర్తన" గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు, ముఖ్యంగా రష్యా?ఉక్రెయిన్ యుద్ధం, గల్ఫ్ ప్రాంత పరిణామాలు వంటి అంతర్జాతీయ పరిస్థితులు భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు.

ఈ నేపథ్యంలో భారతదేశం "ఆవలవశ్రీనీజూతినిణ ఔజీబితినీని" నుంచి "ఆవలవశ్రీనీజూవట ఔజీబితినీని"గా ఎదగాలంటే దేశ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరమన్నారు.దేశ అభివృద్ధి రేటు దెబ్బతినకుండా, భవిష్యత్ ఆర్థిక సవాళ్లను ముందుగానే ఎదుర్కొనేందుకు ప్రధాని మోదీ గారు ప్రజల ముందుకు తీసుకువచ్చిన ఈ సప్త సూత్రాలు రాజకీయాల కోసం కాకుండా దేశ ఆర్థిక భద్రత కోసం చేసినబాధ్యతాయుతమైన విజ్ఞప్తి అని అన్నారు.భారతదేశం ప్రస్తుతం భారీ ట్రేడ్ డెఫిసిట్‌ను ఎదుర్కొంటోందని పేర్కొంటూ, ప్రతి సంవత్సరం సుమారు 700 బిలియన్ డాలర్ల దిగుమతులు జరుగుతుండగా, ఎగుమతులు దాదాపు 400 బిలియన్ డాలర్ల వరకు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో సుమారు 300 బిలియన్ డాలర్ల ట్రేడ్ డెఫిసిట్ దేశ కరెన్సీ విలువపై ప్రభావం చూపుతోందన్నారు.దేశ కుటుంబ పెద్దగా ప్రధాని మోదీ గారు 140 కోట్ల భారతీయుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కొన్ని బాధ్యతాయుతమైన సూచనలు చేశారని పేర్కొన్నారు. "ఖతీవలవనిబితినీని తిబ ఃవబిబివతీ ఎష్ట్రజీని అబీతీవ" అన్న సూత్రంతో భవిష్యత్ సంక్షోభాలను ముందుగానే అరికట్టేందుకు ఈ చర్యలు అవసరమని తెలిపారు.ప్రధాని మోదీ గారు సూచించిన సప్త సూత్రాల్లో ముఖ్యంగా ఒక సంవత్సరం పాటు బంగారం కొనుగోళ్లను వాయిదా వేయాలని కోరారని, శాశ్వతంగా కొనొద్దని కాదు, కేవలం తాత్కాలిక నియంత్రణ మాత్రమేనని స్పష్టం చేశారు.భారతదేశం ప్రపంచంలో చైనా తర్వాత అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకునే దేశమని, ప్రతి సంవత్సరం దాదాపు 800 టన్నుల బంగారం దిగుమతి అవుతోందని తెలిపారు. దీని విలువ సుమారు రూ.5.5 లక్షల కోట్ల నుంచి రూ.6 లక్షల కోట్ల వరకు ఉంటుందని, ఇందులో 95 శాతం వ్యక్తిగత వి ని య ా ా గ ా ని ే క ఉపయోగపడుతోందన్నారు.భారతీయుల వద్ద ఇప్పటికే ప్రపంచంలోనే అత్యధిక ప్రైవేట్ గోల్డ్ నిల్వలు ఉన్నాయని, కేవలం 25 శాతం బంగారం కొనుగోళ్లు తగ్గించినా భారీగా విదేశీ మారక ద్రవ్యం ఆదాచేయవచ్చన్నారు. అదే మొత్తాన్ని భూమి, తయారీ రంగం లేదా మార్కెట్లలో పెట్టుబడులుగా మళ్లిస్తే దేశ ఆర్థిక వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని తెలిపారు.పెట్రోల్, డీజిల్ దిగుమతులపై భారత్ భారీగా ఖర్చు చేస్తోందని పేర్కొంటూ, ప్రజలు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్, కార్ పూలింగ్, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచి, అనవసర ప్రయాణాలను తగ్గిస్తే విదేశీ మారక ద్రవ్యం ఆదాఅవుతుందన్నారు.కరోనా సమయంలో విజయవంతంగా అమలైన "చినీతీని ఈతీనీఎ ఊనీఎవ" విధానాన్ని సాధ్యమైనంత వరకు కొనసాగిస్తే ఇంధన వినియోగం తగ్గడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు."నేను ఒక డాక్టర్‌గా చెబుతున్నాను? భారతదేశంలో అధికంగా వంటనూనె వినియోగం జరుగుతోంది. ఫ్రైడ్ ఫుడ్స్ అధికంగా తినడం వల్ల బీపీ, షుగర్, కొలెస్ట్రాల్, ఊబకాయం వంటి అనేక వ్యాధులు పెరుగుతున్నాయి. ప్రతి కుటుంబం నెలకు కనీసం ఒక లీటర్ ఆయిల్ వినియోగం తగ్గించినా దేశానికి వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుంది. ప్రజల ఆరోగ్య ఖర్చులు కూడా తగ్గుతాయి" అని డా. బూర నర్సయ్య గౌడ్ గారు పేర్కొన్నారు.సహజ వ్యవసాయం, ఆర్గానిక్ ఫార్మింగ్‌ను ప్రోత్సహించడం ద్వారా ఎరువుల దిగుమతులను తగ్గించవచ్చని, భూమి సారాన్ని కాపాడటంతో పాటు రైతులకు దీర్ఘకాల ప్రయోజనం కలుగుతుందని తెలిపారు."స్వదేశీ" ఉత్పత్తులను వినియోగించాలన్న ప్రధాని పిలుపు వెనుక స్పష్టమైన ఆర్థిక దృష్టి ఉందని పేర్కొంటూ, విదేశీ బ్రాండ్లపై ఆధారపడకుండా భారతీయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తే దేశ సంపద దేశంలోనే ఉంటుందన్నారు. చిన్న ఉత్పత్తుల నుంచి లగ్జరీ వాహనాల వరకు స్వదేశీకి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.విదేశీ పర్యటనలు, డెస్టినేషన్ వెడ్డింగ్స్‌పై భారతీయులు భారీగా ఖర్చు చేస్తున్నారని, మన దేశంలోనే అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు ఉన్నప్పుడు విదేశీ ఖర్చులను కొంతవరకు తగ్గించడం ద్వారా కూడా విదేశీ మారక ద్రవ్యం సేవ్ చేయవచ్చన్నారు.ఈ సప్త సూత్రాలను ప్రజలు కనీసం 25 శాతం స్థాయిలో అయినా అమలు చేస్తే దేశ ట్రేడ్ డెఫిసిట్‌ను గణనీయంగా తగ్గించవచ్చని, రూపాయి విలువ బలపడుతుందని, భారతదేశం మరింత ఆర్థికంగా శక్తివంతమైన దేశంగా ఎదుగుతుందని తెలిపారు.బంగారం పెట్టుబడుల కంటే భూమి, ఉత్పత్తి రంగాలు, మార్కెట్లలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఉనీశ్రీట ఇఈలు, ానీలవతీవతిణని ఉనీశ్రీట ఃనీనిటబ వంటి ప్రత్యామ్నాయాల ద్వారా కూడా పెట్టుబడులు పెట్టవచ్చన్నారు.ప్రధాని మోదీ గారు "ఖతీజీఇబితిఇవ చిష్ట్రజీబి జనీబీ ఖతీవజీఇష్ట్ర" అనే విధానాన్ని స్వయంగా ఆచరిస్తున్నారని పేర్కొంటూ, దేశ నాయకులు, ముఖ్యమంత్రులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు ముందుగా ఈ సూత్రాలను పాటిస్తే ప్రజలు కూడా అనుసరిస్తారని తెలిపారు.భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన "యద్యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేతరో జనః" అనే శ్లోకాన్ని ఉదహరిస్తూ, నాయకులు ఏది ఆచరిస్తారో ప్రజలు అదే అనుసరిస్తారని పేర్కొన్నారు. దేశ ప్రయోజనం కోసం అందరూ కలిసి ఈ మార్పులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ అంశాలను రాజకీయ కోణంలో కాకుండా జాతీయ ప్రయోజన దృష్టితో చూడాలని ప్రజలను కోరుతూ, భారతదేశం ఆర్థికంగా మరింత బలోపేతం కావాలంటే ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని డా. బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు.

# ప్రతి ఒక్క అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం.:: కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్




ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 14 2026 ములుగు గురువారం భారత ఎన్నికల సంఘం కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, న్యూఢిల్లీ కార్యాలయం నుండి,ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణపై శిక్షణ కార్యక్రమం పై అన్ని రాష్ట్రాల చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్స్, జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియోసమావేశానికి ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలను నవీకరించేందుకు 16 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 3వ దశను అమలు చేస్తున్నట్లు భారత ఎన్నికల సంఘం 2026 మే 14న ప్రకటించిందని తెలిపారు 2026 మే 30 నుండి అక్టోబర్ 14 వరకు, 3.94 లక్షలకు పైగా బూత్ స్థాయి అధికారులు సుమారు 36.73 కోట్ల మంది ఓటర్ల ఇంటింటి ధ్రువీకరించనున్నట్లు పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ఓటరు జాబితాలను శుద్ధి చేసి ఖచ్చితత్వాన్ని పెంపొందించడం లక్ష్యంగా భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ బి రివిజన్ పై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన ఓటర్ల తొలగింపు, ఇతర




ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి పేర్ల తొలగింపు, ఒకే వ్యక్తి పేరు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదై ఉంటే వాటి గుర్తింపు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించడం జరిగిందన్నారు.అధికారులు గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించేందుకు బూత్ లెవెల్ ఆఫీసర్స్ కు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని తెలిపారు.ప్రస్తుతం ఉన్న ఓటర్లకు ప్రత్యేక ఎన్యూమేషన్ ఫార్మ్స్ అందజేసి వారి వివరాలను ధృవీకరించనున్నట్లు వెల్లడించారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఫామ్-6, తొలగింపుల కోసం ఫామ్-7, సవరణలు, మార్పుల కోసం ఫామ్-8 వినియోగించాలని సూచించారు.అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో చోటు పొందేలా, అనర్హుల పేర్లు తొలగించేలా ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు.జిల్లా స్థాయిలలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తాహసిల్దార్ నితీష్ కుమార్, ఐటీ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డీజిల్ పెట్రోల్ వద్దు బ్యాటరీ సోలార్ ముద్దు

## గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీ హరి



వరంగల్ మే 14 ; వరంగల్ చౌరస్తాలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీ హరి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు ముఖ్య ఉద్దేశం పెట్రోల్ డీజిల్ గ్యాస్ వాటి మీద భారతీయులు ఎప్పుడుఆధారపడవద్దని ఇతర దేశాల మీద ఆధారపడవద్దని ఏ దేశంలో యుద్ధం జరిగిన ఆ యొక్క ఎఫెక్ట్ భారతదేశ మీద కూడా పడుతుందని దాని ద్వారా సమర్లు విజిల్ పెట్రోల్ గ్యాస్ లాంటి ప్రజలకు టైముకుఅందకపోవడం వాటిపై అతిగా అధికమైన రేట్లు పెట్టడం ఇది వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు కనుక ప్రతి ఒక్కరు సైకిల్ వినియోగం పెంచాలి పెట్రోల్ డీజిల్ ని ఆదా చేయాలి పాత వ్యవస్థలో సైకిల్ విధానం అనేది చాలా గొప్పది దానివల్ల ఆరోగ్యమే కాకుండా ఆర్థిక భారం తగ్గుతుంది ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ బ్యాటరీ సోలార్ బండ్లను వినియోగించుకోవాలని అలాగాకముఖ్యమంత్రులు మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మిగతా రాజకీయ నాయకులు వారి యొక్క సెక్యూరిటీ వాహనాలను తగ్గించుకోవాలని కోరారు వీరిని చూసి దేశ ప్రజలు స్ఫూర్తిగా తీసుకొని వారి బాటలు నడవాలని రాజనాల స్త్వరి కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మూలపాక ప్రసాద్ మాగంటి శివ గంద్రకోట రామచందర్ తదితరులు పాల్గొన్నారు...

# నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పూర్తిగా కేంద్రం ప్రభుత్వం వైపల్యం

## -ఓయూ ఐక్య విద్యార్థి సంఘాలు

నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పూర్తిగా కేంద్రం ప్రభుత్వం వైపల్యం అని, నీట్ పేపర్ లికేజీ సంఘటన బాధ్యత వహిస్తూ కేంద్రం విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఓయూ ఐక్య విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ నీట్ పేపర్ లికేజీ సంఘటన బాధ్యత వహిస్తూ కేంద్రం విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నాపత్రం లీకై ఏకంగా పరీక్షనే రద్దు చేయాల్సిన దుస్థితి రావడం కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు.పగలూ రాత్రి కష్టపడి చదివిన ఎంతోమంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 లోనూ నీట్ ప్రశ్నాపత్రం లీకైన ఉదంతం నుంచి గుణపాఠం నేర్చుకోకపోవడం వల్లే మళ్లీ ఈ ఘటన పునరావృతమైందన్నారు. లీకేజీ వెనక ఎంత పెద్దవాళ్ల హస్తం ఉన్నా, వాళ్లందరినీ పట్టుకుని కఠినంగా శికించాలన్నారు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని విజ్ఞప్తి చేశారు. నీట్ పేపర్ లీకేజీకి పూర్తి బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.సాధ్యమైనంత త్వరగా మళ్లీ నీట్ పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి, ఏఐఓబిసిఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల మధు యాదవ్, జెవిఎస్ విద్యార్థి సంఘం అధ్యక్షులు చేరాల వంశీ, ఓయూ ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు ఆవుల శ్రీధర్, సురేందర్, ఏంబిసి ఫోరమ్ అధ్యక్షులు అశ్వన్, ఓయూ విద్యార్థి నాయకులు ప్రభాకర్, భాను ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# పొదుపు చర్యలపై ప్రచార కార్యక్రమాలు

అమరావతి గురువారం నాడు రాష్ట్ర సచివాయలంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో పొదుపు చర్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది. నాదేశం – నా బాధ్యత పేరుతో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఇకపై కొన్నాళ్ల పాటు మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు అవుతాయి. వారానికి ఒకరోజు నో వెహికల్ డే.. ప్రత్యామ్నాయ రవాణాపై దృష్టిపెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. జిల్లాల పర్యటనలలోనూ కాస్ట్ కటింగ్ పాటించాలి. మెజారిటీ మీటింగ్స్ వర్చువల్ గా నిర్వహించాలని ఆదేశం ఇచచారుజ ప్రెజెన్స్ అవసరం లేని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ కల్పించనున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీల టెంపరేచర్ ను 24 నుంచి 27 మధ్య నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఖర్చులు తగ్గించాలి . మంత్రుల నుంచి అధికారుల వరకు వాహనాల సంఖ్యను, వినియోగాన్ని తగ్గించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com